RNI: TELTEL2022\83478

# నిజం చెప్తుతాం

తెలుగు దినపత్రిక

HAPPY NEW YEAR




సూర్యాపేట | గురువారం | 1-01-2026 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:350 | పేజీలు: 4 | వెల: రూ.1/-

## 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రైజింగ్ విజన్ 2047 లక్ష్య సాధన దిశగా పయనిస్తున్నట్లు పేర్కొన్నారు.అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. కొత్త ఏడాది ప్రతి కుటుంబం ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు.



### భారత్-పాక్ ఉద్రిక్తతలను
## మేమే తగ్గించాం

- భారత్-పాక్ మధ్య మధ్యవర్తిత్వం వహించామన్న చైనా మంత్రి వాంగ్ యీ
- ట్రంప్ తరహాలోనే శాంతి దూతగా చెప్పుకునే ప్రయత్నం చేస్తున్న బీజింగ్
- ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్‌కు ఆయుధాలు.. ఇప్పుడు శాంతి వచనాలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తర్వాత ఇప్పుడు చైనా కూడా భారత్-పాకిస్థాన్ మధ్య శాంతి స్థాపన క్రెడిట్‌ను తన ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తోంది. ఈ ఏడాది ఆరంభంలో ఇరు దేశాల మధ్య తలెత్తిన ఉద్రిక్తతలను (ఆపరేషన్ సిందూర్) తగ్గించడంలో తాము మధ్యవర్తిత్వం వహించామని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ సంచలన వ్యాఖ్యలు చేశారు.



### మునిగిపోతున్న
## ఇరాన్ రియాల్

- డాలర్‌తో పోలిస్తే 14 లక్షలకు పడిపోయిన రియల్ విలువ.. బజార్లు బంద్
- ధరల పెరుగుదలపై రాజధాని టెహ్రాన్ సహా ప్రధాన నగరాల్లో భారీ ప్రదర్శనలు

డిసెంబర్31,(నిజం చెప్తుతాం)
ఇరాన్ రాజధాని టెహ్రాన్ ప్రస్తుతం తీవ్ర ఉద్రిక్తతల మధ్య కొట్టుమిట్టాడుతోంది. దేశ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలడం, కరెన్సీ 'రియాల్' విలువ గతంలో ఎన్నడూ లేనంతగా (డాలర్‌కు 1.42 మిలియన్లు) పడిపోవడంతో వ్యాపారులు, సామాన్య ప్రజలు తిరుగుబాట పట్టారు. టెహ్రాన్‌లోని ప్రధాన వాణిజ్య కేంద్రాలు, మొబైల్ మార్కెట్లు, చారిత్రక 'గ్రాండ్ బజార్' మూతపడ్డాయి.



### జపాన్‌ను వెనక్కి
## నెట్టిన భారత్

- 2030 నాటికి జర్మనీని వెనక్కి నెట్టి మూడో స్థానానికి చేరే అవకాశం
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో 8.2 శాతం వృద్ధి
- భారత వృద్ధి రేటుపై ఐఎంఎఫ్ సహా అంతర్జాతీయ సంస్థల సానుకూల అంచనాలు

న్యూఢిల్లీ,డిసెంబర్31,(నిజం చెప్తుతాం)
భారత ఆర్థిక వ్యవస్థ అంతర్జాతీయ వేదికపై సరికొత్త రికార్డు సృష్టించింది. జపాన్‌ను వెనక్కి నెట్టి ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించింది. ప్రస్తుతం భారత స్థూల దేశీయ ఉత్పత్తి (జీడీపీ) విలువ 4.18 ట్రిలియన్ డాలర్లకు చేరుకుందని కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సంస్కరణలపై విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించింది.



### పీపీపీ విధానంలో యంగ్
# ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నిర్వహణ

- రేవంత్ రెడ్డి ఛాన్స్‌లర్‌గా, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి వైస్ ఛాన్స్‌లర్‌గా స్కిల్స్ యూనివర్సిటీ
- పారిశ్రామికవేత్తలతో కూడిన బోర్డ్‌కు ఛైర్మన్‌గా ఆనంద్ మహీంద్రా
- స్కిల్స్ యూనివర్సిటీలో వెయ్యి మందికి చేరిన శిక్షణ పొందిన విద్యార్థులు

\- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్31,(నిజం చెప్తుతాం)
హైదరాబాద్‌లోని యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో శిక్షణ పొందిన విద్యార్థుల సంఖ్య వెయ్యికి చేరుకుంది. ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు ఉద్యోగాలకు సరిపోయే నైపుణ్యాన్ని అందించే లక్ష్యంతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి గత ఏడాది ఆగస్టు 1న శంకుస్థాపన చేశారు. ఈ యూనివర్సిటీని పీపీపీ విధానంలో నిర్వహిస్తున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఛాన్స్‌లర్‌గా, విశ్రాంత ఐఏఎస్ అధికారి సుబ్బారావు వైస్ ఛాన్స్‌లర్‌గా ఉన్నారు.ప్రముఖ పారిశ్రామికవేత్తలతో కూడిన బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ యూనివర్సిటీని పర్యవేక్షిస్తోంది.పారిశ్రామికవేత్తలతో కూడిన బోర్డుకు ఆనంద్ మహీంద్రా ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీలో తాత్కాలిక క్యాంపస్ నిర్వహిస్తున్నారు.

## పుతిన్ నివాసంపై డ్రోన్ దాడి

- పుతిన్ నివాసంపై డ్రోన్ల దాడి జరిగిందన్న రష్యా
- ఆధారాలంటూ వీడియోను విడుదల చేసిన రక్షణ శాఖ



డిసెంబర్31,(నిజం చెప్తుతాం)
రష్యా-ఉక్రెయిన్ మధ్య ఘర్షణలకు ముగింపు పలికేందుకు శాంతి చర్చలు జరుగుతున్న కీలక సమయంలో సంచలన పరిణామం చోటుచేసుకుంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వ్యక్తిగత నివాసంపై ఉక్రెయిన్ డ్రోన్లతో దాడికి ప్రయత్నించిందని రష్యా తీవ్ర ఆరోపణలు చేసింది. దీనికి సంబంధించిన వీడియో ఫుటేజీని రష్యా రక్షణ శాఖ బుధవారం విడుదల చేసింది.

## 2025లో ఏసీబీ దూకుడు

- 199 కేసులు, 273 మంది అరెస్ట్
- 2025లో తెలంగాణ ఏసీబీ 199 అవినీతి కేసులు నమోదు



హైదరాబాద్,డిసెంబర్31,(నిజం చెప్తుతాం)
తెలంగాణలో అవినీతిపై యాంటీ కరప్షన్ బ్యూరో (ఏసీబీ) ఉక్కుపాదం మోపింది. 2025 సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 199 అవినీతి కేసులు నమోదు చేసి, 273 మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు ఏసీబీ డైరెక్టర్ జనరల్ చారు సిన్హా బుధవారం వెల్లడించారు. ఈ ఏడాది ఏసీబీ పనితీరుపై విడుదల చేసిన వార్షిక నివేదికలో కీలక వివరాలను ఆమె పంచుకున్నారు.












# నిర్మల్ పోలీస్ ఐటీ టీం టెక్ టీం సిబ్బంది సేవలకు( ఏ డి జి ) వి.వి.శ్రీనివాస రావు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు!



డిసెంబర్ 31( నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)జిల్లా పోలీసు శాఖలో ఐటీ కోర్ టెక్ టీంలో పని చేస్తూ ఉత్తమ ప్రతిభ, నైపుణ్యం మరియు నిబద్ధతను ప్రదర్శించిన డి.రామక ృష , అజీజ్, రాజేశ్వర్ మరియు మహేందర్‌లు అందించిన సేవలకు గుర్తింపుగా హైదరాబాద్‌లో అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఏ డి జి) శ్రీ వి.వి. శ్రీనివాస రావు గారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.ఈ సందరరేగా వారు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ను కలిసి క ృతజ్ఞతలు తెలియ జేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ, సైబర్ నేరాల నియంత్రణ, డిజిటల్ పర్యవేక్షణ, డేటా నిర్వహణ మరియు ఆధునిక పోలీసింగ్‌కు అవసరమైన సాంకేతిక మద్దతు అందించడంలో ఈ సిబ్బంది కీలక పాత్ర పోషించారు.
జిల్లా ఎస్పీ డా .జి .జానకి షర్మిల మాట్లాడుతూ... భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహం, అంకితభావంతో పని చేస్తూ జిల్లాకు మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని, ఇంకా ఎక్కువ ప్రశంసా పత్రాలు మరియు గుర్తింపులు సాధించాలని ఆకాంక్షించారు.

# నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీనా ఐపీఎస్‌కు ఘన వీడ్కోలు!




డిసెంబర్ 31 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)నిర్మల్ ఏఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న రాజేష్ మీనా ఐపీఎస్ భైంసా ఏఎస్పీ గా బదిలీ అయిన సందరరేగా, నిర్మల్ జిల్లా పోలీస్ నూతన క్వార్టర్స్ ప్రాంగణంలో నిన్న జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... "రాజేష్ మీనా ఐపీఎస్ నిర్మల్ ఏఎస్పీ గా అత్యంత నిబద్ధతతో, ప్రజలతో సాన్నిహిత్యంగా పనిచేశారు. భవిష్యత్తులో కూడా ఇదే క్రమంలో ఉత్తమ సేవలందించి పోలీసులు శాఖకు మరింత గౌరవం, మంచి పేరు తీసుకురావాలని ఆశిస్తున్నాను," అని తెలిపారు.రాజేష్ మీనా ఐపీఎస్ మాట్లాడుతూ... "ఎస్పీ మేడం నాకు ఎంతో మార్గదర్శనం చేశారు. మేడమ్ వద్ద పనిచేయడం ద్వారా అనేక విలువైన విషయాలు నేర్చుకున్నాను. నేర్చుకున్న అనుభవాలను కొత్త బాధ్యతల్లోనూ కొనసాగించి, మరింత శ్రద్ధతో పనిచేస్తాను" అని తెలిపారు.ఈ వీడుకోలు సమావేశంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు భైంసా ఏ ఎస్పీ రాజేష్ మీనా ఐపీఎస్,నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్, ఇన్స్పెక్టర్లు, ఆర్ ఐ లు,ఎస్ఐ లు, ఆర్ ఎస్ ఐ లు ఉన్నారు.మరిన్ని వివరాలు తెలుసుకోవాలనుకుంటున్నారా?

# నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, మున్సిపాలిటీల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ స్టేషన్ల వారీ ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ, ప్రచురణ ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం





డిసెంబర్ 31 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, లోపాలు లేకుండా నిర్వహించడమే ముఖ్య లక్ష్యమని తెలిపారు. మున్సిపాలిటీలకు సంబంధించిన పోలింగ్ స్టేషన్ల వారీ ముసాయిదా ఓటర్ల జాబితా జనవరి 1వ తేదీన సంబంధిత నోటీసు బోర్డులపై ప్రచురించడం జరుగుతుందని వివరించారు.జాబితాలో పేర్లు, చిరునామాలు లేదా ఇతర వివరాల్లో ఏవైనా తప్పులు, అభ్యంతరాలు ఉంటే, నిబంధనల ప్రకారం సకాలంలో సంబంధిత మున్సిపల్ కమిషనర్లకు లేదా జిల్లా అధికారులకు సమర్పించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు.తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం మున్సిపాలిటీల పోలింగ్ స్టేషన్ల వారీ తుది ఓటర్ల జాబితాను 2026 జనవరి 10వ తేదీన ప్రచురించనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు.ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు, సమగ్ర ఓటర్ల జాబితా రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గీతా జిన్నింగ్ వైన్సా యాజమాన్యం నాగనాథ్ పాటిల్ గో సేవ



డిసెంబర్ 31 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)భైంసా పట్టణంలోని గీత జిన్నింగ్ యజమాన్యులు గో సేవ కొరకై నాగనాథ్ పాటిల్ మహిషా గోగ్రసము 21 క్వింటాళ్ల కల్లి దానము 42 బ్యాగులు అందించారు ఈ సందరరేగా గోశాల కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు గోశాలకు చేసిన ఈ సేవకు నాగనాథ్ పాటిల్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు గో సేవలో సకల దేవతలు ఉంటారని భావించి ఈ గోవులకు ధాన్యాన్ని అందించారని తెలిపారు

# కేశంపేట మాజీ జడ్పీటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి వివాహ వార్షికోత్సవ సందరరేగా అన్న ప్రసాదం వితరణ



కేశంపేట డిసెంబర్ 31 (నిజం చెపుతాం) కేశంపేట మాజీ జడ్పీటిసి విశాలా స్రావణ్ రెడ్డికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని శివ మారుతీ గీతా అయ్యప్ప స్వామి దేవాలయంలో 44వ రోజు అయ్యప్ప స్వాముల దీక్ష సందరరేగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కేశంపేట మాజీ జడ్పీటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి తమ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరై, ముందుగా అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందరరేగా తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డిని శాలువాతో సత్కరించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లష్కర్ ఆంజనేయులు, ప్రతాప్ రెడ్డి, రాయికల్ శ్రీను, శ్రీధర్ రెడ్డి, జంగ నర్సింహులు, రేటికల్ నందీశ్వర్, అనసూయమ్మ, దాస క ృష య్య, వెంకటేష్ గౌడ్ స్వామి, కోటిలింగం గౌడ్ స్వామి, మార్గం రాజేష్, గోలేపు రాఘవేందర్, తొండుపల్లి శ్రీచరణ్ రెడ్డి, దిలీప్, గంగమోని సత్తయ్య, నవీన్, రమేష్, మహేష్ గౌడ్, ప్రకాష్ చారి తదితరులు పాల్గొన్నారు.అయ్యప్ప స్వామి భక్తులతో దేవాలయం భక్తిశ్రద్ధలతో కళకళలాడింది.

# అదిలాబాద్ జిల్లా యువజన విభాగం యూత్ అధ్యక్షునిగా చొప్పరి శంకర్



నేరడిగొండ డిసెంబర్ 31(నిజం న్యూస్, ప్రతినిధి):ఈరోజు హైదరాబాద్ లో తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ కార్యలయంలో మన ముదిరాజ్ మహాసభ ఆదిలాబాద్ జిల్లా యువజన విభాగం (యూత్ జిల్లా) అధ్యక్షులు గా నన్ను మన ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్ నియామక పత్రం అందజేశారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన యువజన రాష్ట్ర అధ్యక్షులు బొమ్మరాగోని రాజు ముదిరాజ్ కి మరియు రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్ కి, మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాలెంద్ర శివయ్య కి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మద్దెల సంతోష్ ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి కి, అఖిల భారత కొలి సమాజ్ ఉప అధ్యక్షులు భోజ్జా నారాయణ ముదిరాజ్ కి ఆదిలాబాద్ పట్టణ అధ్యక్షులు ధరవేణి రాము ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి దర్శ రవి ముదిరాజ్ కు పట్టణ ముదిరాజ్ నాయకులకు, జిల్లా ముదిరాజ్ నాయకుల కు ధన్యవాదములు మీ కంచం లక్ష్మన్ ముదిరాజ్ మన ముదిరాజ్ మహాసభ యువజన ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు ఉన్నారు

# బేస్తవార్ పేట్ 25వ వార్డ్‌లో విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం



డిసెంబర్ 31 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)బేస్తవార్ పేట్, డిసెంబర్ 31: 25వ వార్డ్‌లో గత కొన్ని సంవత్సరాలుగా తక్కువ ఎత్తులో ఉన్న మరియు వంగిపోయిన ఇనుప కరెంట్ పోల్స్‌తో పాటు కోతుల కారణంగా తరచూ విద్యుత్ అంతరాయాలు ఎదురవుతున్నాయి. ఈ సమస్యలను గమనించిన స్థానికులు వాటిని వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ ఎడిపెల్లి నరేందర్ ద ృష్టికి తీసుకువచ్చారు.ఈ మేరకు ఆయన విద్యుత్ శాఖ ఏఈ రాజ్ కిరణ్‌తో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. పాత ఇనుప పోల్స్‌ను తొలగించి, కాంట్రాక్టర్ రాజ్ మోహన్ ద్వారా 9 మీటర్ల ఎత్తైన సిమెంట్ కరెంట్ పోల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ పనులను పూర్తి చేయడానికి విద్యుత్ శాఖ సిబ్బంది మరియు కాంట్రాక్టర్ రాజ్ మోహన్ బ ృందం క ృషి చేసింది.దీంతో విద్యుత్ అంతరాయాలు తగ్గి భద్రత పెరగడంతో పాటు వార్డ్‌లో విద్యుత్ సరఫరా మెరుగుపడింది. ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించడంతో వార్డ్ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందరరేగా వార్డ్ ప్రజలు ఎడిపెల్లి నరేందర్‌కు మరియు విద్యుత్ శాఖ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

# నక్కలడ గ్రామ సర్పంచ్‌ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు చాట్ల ఉమేష్



నేరడిగొండ /బోథ్ డిసెంబర్ 31(నిజం న్యూస్, ప్రతినిధి ):గ్రామాభివ ృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో సర్పంచ్ అడ్వా నవీన్ కుమార్ చూపుతున్న నాయకత్వం, నిబద్ధత అభినందనీయమని నాయకులు ప్రశంసించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, గ్రామ సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్న ఆయన సేవలు ఇతర ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజాసేవే ఈ రోజు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉమేష్ అన్న కార్యాలయంలో నక్కలడ గ్రామ సర్పంచ్ అడ్వా నవీన్ కుమార్ ని ఘనంగా సన్మానంలక్ష్యంగా పనిచేసే నాయకులను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని, ఇలాంటి సన్మాన కార్యక్రమాలు కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతాయని ఈ సందరరేగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి సీనియర్ నాయకులు చాట్ల ఉమేష్ చంటి షేక్ అబూ యువ నాయకులు అచ్యుతానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసాగర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో నూతన సంవత్సర వేడుకలు.




శేరిలింగంపల్లి, డిసెంబర్ 31 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – నల్లగండ్ల మరియు తెలాపూర్ ప్రాంతాల్లో ఐ ఐ టీ –జె ఈ ఈ, నీట్ ఫౌండేషన్ తయారీలో ప్రముఖ సంస్థగా పేరొందిన విద్యాసాగర్ ఇన్సిట్యూట్ అఫ్ ఎక్సైంస్ నూతన సంవత్సర వేడుకలను ఉత్సాహభరితంగా నిర్వహించింది. ఈ సందరరేగా విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు మరియు సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ విద్యా సంవత్సరంలో జనవరిలో జరగనున్న ఐ ఐ టీ –జె ఈ ఈ పరీక్షలకు హాజరుకాబోతున్న విద్యార్థులకు ప్రత్యేకంగా ప్రోత్సాహక సందేశాలు అందించారు. విద్యార్థుల సిద్ధతపై యాజమాన్యం పూర్తి విశ్వాసం వ్యక్తం చేస్తూ, వారి విజయానికి శుభాకాంక్షలు తెలిపింది. అదేవిధంగా, విద్యాసాగర్ ఇన్సిట్యూట్ అఫ్ ఎక్సైంస్ ఒక ఆశాజనకమైన మరియు అభివ ృద్ధి చెందుతున్న జూనియర్ కాలేజీ గా ప్రస్తుత విద్యా సంవత్సరంనుండి తరగతులు ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. ఈ జూనియర్ కాలేజీ లో ఎంపీసీ, బైపీసీ, ఏం ఈ సి మరియు సి ఈ సి కోర్సులు అందుబాటులో ఉండనున్నాయని, బలమైన అకడమిక్ ఫౌండేషన్, కాన్సెప్చ్యువల్ క్లారిటీ, కాంపిటీటివ్ ఎక్సమ్ ప్రేపరషన్ పై ప్రత్యేక ద ృష్టి సారిస్తామని తెలిపారు. అదనంగా, ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్షిప్స్ అందించనున్నట్లు ప్రకటిస్తూ, విద్యా ప్రతిభను ప్రోత్సహించడం మరియు అర్హులైన విద్యార్థులను ఆదుకోవడమే సంస్థ లక్ష్యమని వెల్లడించారు. ఈ కార్యక్రమం నాణ్యమైన విద్య, సమగ్ర అభివ ృద్ధి మరియు భవిష్యత్తు విజయవంతులైన విద్యార్థులను తీర్చిదిద్దడంలో సంస్థ నిబద్ధతను పునరుదాటిస్తూ, సానుకూల వాతావరణంలో ముగిసింది.

# భూగర డ్రైనేజీ సమస్య పరిష్కారమే ధ్యేయం

**-రాగం నాగేందర్ యాదవ్.**

శేరిలింగంపల్లి, డిసెంబర్ 30 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – భూగర్ డ్రైనేజీ సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని డివిజన్ పరిధిలోని అన్ని కాలనీ, బస్తీల్లో మౌలిక వసతులు ఎమ్మెల్యే సహకారంతో కల్పిస్తున్నామని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. రోలింగ్ మీడోస్ మరియు పలు కాలనీలలో రూ. 55 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే భూగర్ డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణ పనులకు పిఏసీ ఛైర్మెన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే శ్రీ అరెకపూడి గాంధీ, జలమండలి అధికారులతో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొని శంకుస్థాపన చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూగర్ డ్రైనేజీ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని పలు కాలనీలలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు అలాగే మా ద ృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకుని ప్రత్యేక చొరవతో శేరిలింగంపల్లి డివిజన్ లో అభివ ృద్ధి పనులు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. అత్యవసరం ఉన్న చోట, నిత్యం డ్రైనేజీ పొంగుతున్న ప్రాంతాలలో ప్రథమ ప్రాధాన్యతగా పనులు పూర్తి చేస్తామని అన్నారు. కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు క ృషి చేస్తూ.. కాలనీలను అన్ని రంగాలలో అభివ ృద్ధి చేసి సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే తమ సంకల్పం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, రోలింగ్ మీడోస్ కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ రవి కుమార్, జనరల్ సెక్రటరీ కేశవ రావు, వెంకటేశ్వర్లు, సుధాకర్ రెడ్డి, వెంకట్, వెంకట్ రెడ్డి, సెంట్రల్ పార్క్ ఫేస్ 2 జనరల్ సెక్రటరీ వేణు, అరుణ, మాధవ హిల్స్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, శిల్ప వ్యాలీ జనరల్ సెక్రటరీ భవాని, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ శ్రీకర్, విషు , గోపికాంత్, శ్రీ వెంకటేశ్వరా కాలనీ ప్రెసిడెంట్ ఫణిందర్, మల్లేష్, పవన్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.



# అంబర్‌పేట్ ఎమ్మార్వోను కలిసిన కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్



అంబర్పేట్: డిసెంబర్ 31( నిజం చెపుతాం )అంబర్‌పేట్ డివిజన్‌కు సంబంధించిన పలు సమస్యలపై అంబర్‌పేట్ కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ గారు ఎమ్మార్వో అన్వర్ హుస్సేన్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి పథకాల చెక్కులు త్వరితగతిన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో గారికి వినతిపత్రం అందజేశారు.అలాగే లకోటియా ప్రభుత్వ పాఠశాలలో మంచినీటి వసతి సరిగా లేదని పత్రికల్లో వచ్చిన వార్తకు స్పందించిన కార్పొరేటర్, పాఠశాలను సందర్శించి నీటి ట్యాంక్‌ను పరిశీలించారు. మోటార్ పనిచేయడం లేదని గుర్తించిన ఆయన, వీలైనంత త్వరగా నూతన మోటార్‌ను ఏర్పాటు చేయిస్తామని పాఠశాల ప్రిన్సిపాల్‌కు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఏఈ ప్రదీప్ కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రమేష్, రవి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంతోష్ చారి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె. ప్రసాద్ నూతన సంవత్సర శుభాకాంక్షలు..



శేరిలింగంపల్లి, డిసెంబర్ 31 నిజం చెపుతాం : – ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రసాద్ టీం సభ్యుల సహకారంతో గత 20సంవత్సరాలలో మియాపూర్ డివిజన్ ప్రజలకి యెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించుటకు నాకు ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని సహకరించినందుకు అందరికీ పేరు పేరున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. ప్రసాద్స్ ఫౌండేషన్ తరపున చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మనమందరం నూతన ఉత్సాహం తో మియాపూర్ డివిజన్ లొ మరిన్ని మంచిపనులతో, అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడానికి మీ సహకారం కావాలి అని రాబోయే రోజులలో మీ అందరితో కలిసి మరింత ఉత్సాహంగా పనిచేసే అవకాశం కల్పించాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నానని డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తెలిపారు.

# ఘనంగా ఊయల కార్యక్రమం పాల్గొన్న ప్రముఖులు..



ఘనంగా ఊయల కార్యక్రమం పాల్గొన్న ప్రముఖులు..శేరిలింగంపల్లి, డిసెంబర్ 31 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – మియాపూర్కు చెందిన తాండ్ర మహిపాల్ గౌడ్ కుటుంబంలో జన్మించిన బాబు కి సంబంధించిన ఊయల కార్యక్రమం హెచ్ఎమ్టీ స్వర్ణపురి కాలనీ కమ్యూనిటీ హాల్లో సంప్రదాయ పద్ధతుల్లో ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించబడింది.ఈ శుభకార్యక్రమానికి మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ , సీనియర్ నాయకులు మోహన్ ముదిరాజ్ , పల్లె మురళి లు హాజరై వార్ కుమారుడికి ఆశీర్వచనాలు అందజేశారు.అలాగే కుటుంబ సభ్యులు రాంచందర్ గౌడ్ , శ్రీనివాస్ ముదిరాజ్, మన్నే విజయ్ ముదిరాజ్, రమేష్, బాబు రావు, రత్నాచారి, సాయి తదితరులు కార్యక్రమం కు పెద్ద సంఖ్యలో హాజరైన బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు శిశువుకు దీర్ఘాయుష్షు, ఆరోగ్యం, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.

# శేరిలింగంపల్లి ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.



**-చిర్రా రవీందర్ యాదవ్.**

కొత్త ఏడాది అంతా శుభం కలగాలని ఆకాంక్ష, ప్రతి ఒక్కరికి వారి వారి పనిలో విజయాలు కలగాలని భగవంతుడికి వేడుకోలు, శేరిలింగంపల్లి యువనాయకులు, భారాస సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడి, శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రజలకు భారాస సీనియర్ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాది అంతా మంచి జరగాలని ఆకాంక్షించారు. కొత్త ఏడాదిన విజయాలు కలగాలని ఆ భగవంతుడిని వేడుకుంటున్నానని స్పష్టం చేశారు. నూతన సంవత్సరం నుంచి ప్రతి పనిలో వారికి ఘన విజయాలు సాధించేలా భగవంతుడి దీవెనలు ప్రతి ఒక్కరికి ఉండేలా చూడాలని కోరుకుంటున్నట్లుగా వెల్లడించారు. నూతన సంవత్సరాన్ని ప్రతి ఒక్కరు ఆనందంగా జరుపుకోవాలని కోరారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరు పండుగ వాతావరణంలో జరుపుకుంటారని గుర్తు చేశారు. నూతన సంవత్సరం వేళ శేరిలింగంపల్లిలోని ప్రజలు, భారాస శ్రేణులు, కార్యకర్తలు, నేతలకు ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా పార్టీ సీనియర్ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ శుభాకాంక్షలను తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం అందించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



డిసెంబర్ 31( నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేద ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది కాలంలో జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, ప్రసూతి ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు తదితర అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు అందించిన వైద్య సేవల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇన్పేషెంట్, అవుట్పేషెంట్ సేవలు, ఇతర వైద్య సదుపాయాలు, ఆసుపత్రుల్లో కల్పించిన మౌలిక వసతులపై సమీక్షించారు. ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మరింత మెరుగైన వైద్యం అందేలా అన్ని స్థాయిల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా వైద్య కళాశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. వైద్య కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులు 99 శాతం ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమని పేర్కొంటూ విద్యార్థులు, అధ్యాపకులను అభినందించారు. రానున్న రోజుల్లో కూడా మెరుగైన బోధన అందిస్తూ ఇలాంటి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాలలో మౌలిక సదుపాయాల పనులు ఏవైనా పెండింగ్లో ఉంటే వెంటనే పూర్తి చేసి, విద్యార్థులకు అనుకూల వాతావరణంలో విద్యాభ్యాసం చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం గ్రామీణ ప్రజల కోసం వారి నివాస ప్రాంతాల్లోనే క్షయ వ్యాధిని గుర్తించే పోర్టబుల్ ఎక్స్రే యంత్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు క్షయ వ్యాధి నిర్ధారణలో ఈ యంత్రం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. దీని ద్వారా ప్రజలకు ప్రయాణ భారం తగ్గి, వేగంగా చికిత్స ప్రారంభించేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు. యంత్రం పనితీరును అధికారులు కలెక్టర్కు వివరించారు సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రాజేందర్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గోపాల్స సింగ్ సరోజ, సురేష్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు





**- జూనియర్ సివిల్ జడ్జ్ ప్రథమ శ్రేణి న్యాయవాది శ్రీధర్ మంథాని**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి డిసెంబర్ 31(నిజం చెపుతాం) సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే నేర చరిత్ర లేకుండా, చట్టాలను గౌరవిస్తూ, సమాజ ఉన్నతిని కాంక్షించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జూనియర్ సివిల్ జడ్జ్ ప్రథమ శ్రేణి న్యాయవాది శ్రీధర్ మంథాని అన్నారు. బుధవారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాయణఖేడ్లో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తమ సమాజ నిర్మాణం కోసం నేటి విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకొని సమాజంలోని నేర ప్రవృత్తిని రూపుమాపాలన్నారు . ముఖ్యంగా సమాజంలో డ్రంక్ అండ్ డ్రైవ్ , డ్రగ్స్ , సోషల్ మీడియా, సైబర్ క్రైమ్ , ఈవ్ టీజింగ్ ,వరకట్న వేధింపులు తదితర క్రిమినల్స్ నేరాలు పెరిగాయని వీటి బారిన పడకుండా విద్యార్థులు జాగ్రత్త పడాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి తన జీవితంలో ఉన్నత లక్ష్యాలు సాధించడానికి తల్లిదండ్రుల ఆశయ సాధన కోసం ఉత్తమ సమాజం కోసం నేర రహిత సమాజం కోసం ముందుండాలన్నారు . ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మన్మధ కిషోర్ , ఉపాధ్యాయులు రాజశేఖర్, చంద్ర శేఖర్ ఆచార్య, హమీద్, జైపాల్ రెడ్డి, సంగ్రామ, భీమ్రావ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఎఫ్‌పి ఓసభ్యత్వం స్వికరణ... సర్పంచ్





జనగాం జిల్ల నిజాం చెపుతాం డిసెంబర్ 31(నిజాం చెపుతాం):లింగాల గణపురం మండలంలోని సిరిపురం గ్రామంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఎఫ్ పి ఓ సభ్యత్వం స్వికరణ అవగాహనా కార్యక్రమం లో పాల్గొన్న గ్రామ సర్పంచ్ చిటకొర్ సంపత్ ఉపసర్పంచ్ బస్వగాని లలిత. వార్డ్ సభ్యులు బండ్రు బీరయ్య, బస్వాగని విట్టల్ ,కాంతి భాగ్య మహేందర్, కొండా వాణిశ్రీ ,ఏండ్రా సంధ్య ప్రకాష్ మరియు పాక్స్ మాజి డైరెక్టర్ వేముల కృష్ణా రెడ్డి,డీసీసీ బ్యాంక్ సీఈఓ శ్రీనివాస్ గౌడ్ గ్రామ రైతులుచిటకొర్ మల్లేశం దయ స్వామి. బొమ్మెళ్ల మల్లేష్ బర్ల అంజయ్య, కిసరా రంగారెడ్డి బండ వెంకటేష్,బర్ల యాదగిరి,బండ్రు మల్లికార్జున, బండ్రు జెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకలకు డీజేలకు అనుమతి లేదు ఎస్సై బి శ్రావణ్ కుమార్



జనగామ జిల్లా డిసెంబర్ 31(నిజాం చెపుతాం):నిబంధనలకు విరుద్ధంగా డీజే లు నిర్వహించినట్లయితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొనబడును.మద్యం సేవించి వాహనాలు నడపరాదు డిసెంబర్ 31,జనవరి 1 రోజులలో ప్రాంతం లింగాల గణపురం మండలమంతటా డ్రంక్&డ్రైవ్ నిర్వహిస్తూ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రజలు ఎవరూ కూడా 31 డిసెంబర్ రాత్రి రోడ్లమీద కేకులు కట్ చేయడం గానీ బైకుల మీద ఓవర్ స్పీడ్ తో వెహికల్స్ నడపడం గాని చేయరాదు. ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలి.రోడ్లపైన క్రాకర్స్ కాల్చడం వంటివి చేయరాదు.డిసెంబర్ 31 అనేది ప్రతి సంవత్సరం వస్తుంది కానీ జీవితం కోల్పోతే మళ్ళీ రాదు.ముఖ్యంగా యువత ఒక్కరోజు ఆనందం గురించి జీవితాన్నిపణంగా పెట్టకండి..అదేవిధంగా చైనా మాంజా ఉపయోగించడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వాటిని నిషేధించడం జరిగింది.ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయి.

# ఇల్లందు మండల మరియు పట్టణ ప్రజలకు ఇల్లందు పోలీస్ వారి సూచనలు..




సూచనలు....మీరందరూ నూతన సంవత్సర వేడుకలు మీ మీ కుటుంబ సభ్యులతో సంతోషం గా జరుపుకోవాలని కోరుతున్నాము.యువకులు బైక్ మీద ప్రమాదకర విన్యాసాలు, అతి శబ్దాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకి గురి చేయవద్దు. చేస్తే అటువంటి వాహనాలు స్వాధీనం చేసుకోబడతాయి మరియు కేసులు నమోదు చేయబడతాయి ...బహిరంగ ప్రదేశాలలో మద్యపానం చేసినట్లతే కేసులు నమోదు చేయబడును ...గొలుసుకట్టు దుకాణాలల్లో మద్యం విక్రయించినా సేవించినా కేసులు నమోదు చేయబడును ...నూతన సంవత్సరం సందర్భంగా ఇల్లందు నలు వైపులా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుంది. కావున మద్యం సేవించి వాహనాలు నడపరాదు.మద్యం సేవించి పోలీసులకి దొరికిన యెడల మీరు జైలుకి వెళ్లాల్సి వస్తుంది. మీ సంతోష సమయం పోలీస్ స్టేషన్ లో గడపకండి.స్త్రీలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించండి,మీ ఆనందం కోసం ఇతరులకు ఇబ్బంది కల్గించ వద్దు.

# మాచిరెడ్డిపల్లిలో ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ

**- 850 గొర్రెలు, 170 మేకలకు చికిత్స,పెంపకదారులకు అవగాహన కల్పించిన పశువైద్యాధికారి**



నాగారం, డిసెంబర్ 31.నిజం చెపుతాం...మాచిరెడ్డిపల్లి గ్రామంలో గొర్రెలు, మేకల పెంపకదారుల సంక్షేమాన్ని లక్ష్యంగా ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ వడ్డే వెంకన్న అధికారికంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని 850 గొర్రెలు, 170 మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. అనంతరం నాగారం మండల పశువైద్యాధికారి డాక్టర్ బత్తుల రవి గారు గొర్రెలు, మేకల పెంపకదారులకు నట్టల వల్ల జీవాలలో కలిగే నష్టాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు.నట్టల వల్ల జీవాలలో పారడం, బరువు పెరగకపోవడం, ప్రత్యుత్పత్తి సమస్యలు తలెత్తడం, జీవాలు తిరిగి కట్టకపోవడం, రోగ నిరోధక శక్తి క్షీణించడం వంటి సమస్యలు వస్తాయని వివరించారు. కావున ప్రభుత్వం అందిస్తున్న ఉచిత నట్టల నివారణ మందులను తప్పనిసరిగా త్రాగించాలని పెంపకదారులను కోరారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పసునూరు జె వి ఓ నాగరాజు, ఫణిగిరి ఎల్ ఎస్ ఏ టి.మురళి, నవీన్ పాల్గొన్నారు. అలాగే గొర్రెలు, మేకల పెంపకదారులు నాతి మధు, నాతి శ్రీను, నాతి కరుణాకర్, మట్టగజం సోమయ్య, శీల అవిలయ్య, సోమయ్య తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# దాతల సహకారంతో వైకుంఠ దామం అభివృద్ధి పనులు

గరిడేపల్లి డిసెంబర్ 31 (నిజం చెపుతాం)దాతల సహకారంతోటి గరిడేపల్లి హిందూస్మశాన వాటికలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్ తెలిపారు. బుధవారం పనులను ఆమె పర్యవేక్షించారు. గ్రామానికి చెందిన నూకల రంగారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు గోపిరెడ్డి, రామిరెడ్డి సహకారంతో సుమారు 70,000 రూపాయలువెచ్చించి వాటర్ ట్యాంకు, స్నానం చేయడానికి నల్లాలు షవర్లు, ఫ్లోరింగ్, గదినిర్మాణము తదితర పనులు చేపట్టినట్టు ఆమె తెలిపారు. గతంలో గ్రామానికి చెందిన దాతలు ప్రహరీ గోడ, బోరు మోటారు, గేట్లు, ఏర్పాటు చేయడం జరిగిందని, దాతలు ముందుకు వచ్చి సహకరిస్తే స్మశాన వాటికలు ఇంకా మంచిగా తీర్చిదిద్దవచ్చును అన్నారు. ఆమె వెంట ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, మేకపోతుల నరేష్ పాల్గొన్నారు.



# నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా గుడుగుంట్ల బిక్షం గౌడ్





గరిడేపల్లి డిసెంబర్ 31 (నిజం చెపుతాం) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల ప్రెస్ క్లబ్ ఎన్నికలు జరిగాయి. బుధవారం రోజు జరిగిన ఈ ఎంపికలలో గరిడేపల్లి మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా భిక్షంగౌడ్ ప్రధాన కార్యదర్శిగా పెండెం సుందరయ్య గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రజల సమస్యలను పత్రికా పరంగా తీసుకెళ్లడం, జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తానని నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బిక్షం గౌడ్ అన్నారు. పత్రిక విలేకరులు అంటే అంత ఒకటే అని పెద్ద పేపరు మరియు చిన్న పేపరు అని తేడాలు ఏమీ ఉండవని జరిగే అన్యాయాన్ని రాసే ధైర్యం దమ్ము ఉన్నవాడే విలేకరిని ఎవరికీ తొత్తుగా వ్యవహరించకుండా ఎటువంటి కరప్షన్ చేయకుండా నిజాలను నిర్భయంగా రాస్తానని అర్హులైన విలేకరులకు కచ్చితంగా ఇంటి స్థలాలు మరియు ఇల్లులు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపారు నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న జర్నలిస్టు సోదరులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని అధికారులు ప్రజాప్రతినిధులు వివిధ రాజకీయ నాయకులతో సమన్వయంగా పనిచేస్తూ జర్నలిస్టుల అభివృద్ధికి తోడ్పడతానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొంపెల్లి కృష్ణారావు, మన్నెం రామ్ రెడ్డి, త్రిపురం లక్ష్మారెడ్డి, గోరంట్ల శ్రీనివాస్, ఉపేందర్, షేక్ అబ్దుల్ రహిమాన్, గణపరపు విజయ్ పాల్గొన్నారు.

# నట్టల నివారణ మందును సద్వినియోగం చేసుకోవాలి

**-సాధువెల్లి సర్పంచ్ ప్రసాద్**



యాదగిరిగుట్ట,డిసెంబర్31(నిజంచెపుతాం) మండలంలోని సాధువెల్లి గ్రామంలో పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం గ్రామ సర్పంచ్ సుంకె ప్రసాద్ ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీవాల పెంపకందారులు తమ జీవాలకు నట్టల నివారణ మందులతో రోగ నిరోధక శక్తి పెరిగి జీవాలు త్వరగా అభివృద్ధి చెందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు అశోక్ నాయక్, ఉపసర్పంచ్ శ్రీకాంత్, వార్డు సభ్యులు, డొంకెన బాలరాజు గౌడ్, గణేష్ గౌడ్, దుబ్బాసి కుమారస్వామి, ఈడేం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత



వలిగొండ డిసెంబర్ 31 (నిజం చెపుతాం)
మండల పరిధిలోని పులిగిల్ల గ్రామానికి చెందిన గొడుగు వెంకటేశ్వర్లు ఆనారోగ్యంతో మరణించడం జరిగింది. మృతుడు నిరుపేద కుటుంబానికి చెందినవాడు కనీసం ఉండడానికి ఇల్లు కూడా లేదని సమాచారం తెలిసిన వెంటనే ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బుగ్గ మల్లేశ్, గ్రామ నాయకులు, మాజీ ఎంపీటీసీ బందారు ఎల్లయ్య, కొలను రాంరెడ్డి, ఆలేటి కొండల్, మన్నెం వెంకట్ రెడ్డి, వడ్డేమాన్ శ్రీనివాస్, దొడ్డి మురళి, ఏ జే ఆర్ ఫౌండేషన్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యాద్రి పరిసర ప్రజల కోరిక నెరవేర్చిన డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి





వలిగొండ డిసెంబర్ 31 (నిజం చెపుతాం)మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి నిత్యం వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి వేలాదిగా భక్తులు స్వామి వారి దర్శనార్థం వస్తూ ఉంటారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మత్స్యాద్రి ఘాట్ రోడ్డును తన సొంత నిధులతో పూర్తి చేయించి భక్తులకు అందుబాటులో తెచ్చిన ఘనత అనంతరెడ్డికే దక్కుతుందని ఈ సందర్భంగా ప్రజలు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాకిటి అనంతరెడ్డి అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా మారగోని శ్రీనివాస్ గౌడ్ ఎన్నిక



వలిగొండ డిసెంబర్ 31 (నిజం చెపుతాం) వలిగొండ మండల వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. రెండోసారి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా మారగోని శ్రీనివాస్ గౌడ్ (ప్రజా అక్షరం) ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కూచిమల్ల నాగేష్ (నిజం చెపుతాం), గౌరవ సలహాదారులుగా బల్గూరి వెంకటరెడ్డి క్రైమ్ మిర్రర్, ప్రధాన కార్యదర్శిగా రెబ్బ కుమార్ స్వామి సాక్షి డిజిటల్, కార్యదర్శిగా నీలం నరేందర్ కలం నిఘా, కోశాధికారిగా కందుల నరసింహ (పోలీసు నరసింహ) తొలి వార్త, మీడియా కన్వీనర్ గా మార్క భగవంత్ గౌడ్ ఆదాబ్ హైదరాబాద్, మీడియా కో- కన్వీనర్ గా దేశబోయిన కృష్ణస్వామి ప్రజా ప్రతిభ లు ఏకగ్రీవంగాఎన్నుకోబడినారు.వలిగొండ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులుగా బొడిగె సుదర్శన్ ప్రజా పక్షం, వీసం రాజు చంద్ర న్యూస్, సంగిశెట్టి విజయ్ కుమార్ వార్తా వేదిక సూర్య, దంతూరి లక్ష్మయ్య తెలంగాణ గళం, దంతూరి నరేష్ కూమార్ ఉదయ అక్షరం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న మాదాను అంథోని



అడ్డగూడూరు: డిసెంబర్ 31(నిజం చెపుతాశీ)యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల పరిధిలోని గోవిందపురంలో జరిగిన స్థానిక ఎన్నికలలో భాగంగా మాధాను అంథోని సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేశారు,నేను గెలిచిన లేక ఓడినా ప్రతి నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేస్తా అని హామీ ఇచ్చారు... సర్పంచ్ గా ఓడినా ఇచ్చిన హామీ మేరకు ఈరోజు ఏడ్ల జోజ్జప్ప కుటుంబానికి సరిపడా నిత్యావసర సరుకులను మదను అంథోని అందజేశారు కార్యక్రమం లో నూతన గ్రామ పంచాయతీవార్డ్ సభ్యులు ఏడ్ల రవి,పసల బాలరాజు, మధు, గ్రామ శాఖ అధ్యక్షులు వంగూరి పేతురు, మాజీ ఉప సర్పంచ్ సంతోష్,పెరకు పిచ్చయ్య, మదను బాలస్వామీ తదితరులు పాల్గొన్నారు

# అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ మరియు ఐటిఐ బిల్డింగ్ కి భూమి పూజ చేసిన మంత్రి: గడ్డం వివేక్



అడ్డగూడూరు డిసెంబర్ 31 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో ప్రభుత్వ ×ల× మరియు అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (ాూజ) శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులు కార్మికఉపాధి, శిక్షణ, కర్మగారాల,గనులు & భూగర్భ శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి మరియు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వ విప్ మరియు ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మరియు మిర్యాలగూడ శాసనసభ్యులు మరియు బత్తుల లక్ష్మారెడ్డి తో కలిసి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ాూజ మరియు ఐటిఐ కాలేజ్ బిల్డింగ్ కు శంకుస్థాపన చేసిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలో ఉన్న విద్యార్థులకు ఈ సెంటర్ ద్వారా విద్య తో పాటు ఉపాధి కూడా పొందుతారని అన్నారు ఇక్కడ ఉన్న విద్యార్థులు ఐటిఐ చేయాలంటే నల్లగొండకు భువనగిరికి లేదా హైదరాబాదుకు పోవాల్సి వచ్చే సూర్యాపేటకు పోవాల్సి వచ్చేది ఇప్పుడు ఆ సమస్యలన్నీ తొలగిపోయాయి అని సంతోషంగా వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ే ఎదలకు విద్య ఉపాధి వైద్యం అన్ని అందుతున్నాయని అన్నారు ఒకే చోట ఎంపిడిఓ ఎమ్మార్వో ఆఫీసులతోపాటు ఈ కాలేజీ కూడా ఉండటం ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారూ ఈ కాలేజీ మోత్కూరు గుండాల మరియు అడ్డగూడూరు మండల ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు ఇట్టి ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ఉద్యోగులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మరియు మండల నాయకులు మండలంలోని వివిధ గ్రామాల గ్రామ సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు,ాౌవీజ, మాజీ ాూజూ చైర్మన్ లు ,డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ఎన్నికల అవగాహనకు ఆలేరు పీఎం శ్రీ పాఠశాలలో మాక్ పోలింగ్







ఆలేరు డిసెంబర్ 31 (నిజం చెపుతాం)ఆలేరు బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాదిరి ఎన్నికలు (మాక్ పోలింగ్) విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే ఎన్నికల పట్ల అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని అన్నారు.పాఠ్యాంశాల్లో నేర్చుకున్న ఎన్నికల నిర్వహణను ప్రయోగాత్మకంగా చూడడం వల్ల విద్యార్థుల్లో మరింత అవగాహన పెరుగుతుందన్నారు.ఎన్నికల నోటిఫికేషన్ విడుదల,అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ,అర్హత లేని దరఖాస్తుల తిరస్కరణ,తుది అభ్యర్థుల జాబితా ప్రకటించడం,ప్రచారానికి సమయం ఇవ్వడం,నిర్ణీత రోజున ఎన్నికలు నిర్వహించడం,ఓట్ల లెక్కింపు, తుది ఫలితాల ప్రకటన,ఎన్నికైన వారికి సర్టిఫికెట్లు అందజేయడం వంటి అన్ని అంశాలను ఈ మాక్ పోలింగ్ ప్రక్రియలో చేపట్టినట్లు తెలిపారు.సోషల్ టీచర్ సుజారాణి పర్యవేక్షణలో నిర్వహించిన ఈ మాక్ పోలింగ్లో పాఠశాల ఉపాధ్యాయులు రావుల సత్యనారాయణ రెడ్డి,హేమలత, డా.పోరెడ్డి ం ం గ య ్య , జ . ్న ద ు ల ు , ద ా డ ల వెంకటేష్,కే.మల్లేశం,ఆదినారాయణ,జ్యోత్స్న,ఎన్.సి.సి క్యాడెట్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.ఎన్నికలు సజావుగా సాగేందుకు ఎన్.సి.సి ఆఫీసర్ దూడల వెంకటేష్ మరియు ఎన్.సి.సి క్యాడెట్లు విశేష సహకారం అందించారు.విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# సర్పంచ్ గా తండ మంజుల నర్సింహా గౌడ్ గెలుపుతో దుర్గామాతకి మొక్కులు చెల్లించుకున్న జంగులు





ఆత్మకూర్(ఎం) డిసెంబర్ 31(నిజం చెపుతాం) పల్లెర్ల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా తండ మంజుల నర్సింహా గౌడ్ గెలుస్తే 101 కొబ్బరికాయలు కొడుతా అని దుర్గామాతకి మొక్కులు మొక్కిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వస్తుపుల నాగరాణి జంగులు దంపతులు తండ మంజుల నర్సింహా గౌడ్ సర్పంచ్ గా భారీ మెజార్టీతో గెలుపొందరు ఈ సందర్భంగా వస్తుపుల నాగరాణి జంగులు దుర్గామాతకి 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం వారికీ మరియు మీడియా ప్రతినిధులకు శాలువాతో సన్మానం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు చేసిన ఆత్మకూర్ మాజీ జడ్పీటీసీ నరేందర్ గుప్తా మాజీ ఎంపీటీసీ మల్లారెడ్డి ఈ కార్యక్రమం లో బీజేపీ పార్టీ ఆరోవ వార్డు సభ్యులు మణికాంత్ కాంగ్రెస్ పార్టీ ఏడోవ వార్డు సభ్యులు జ్యోతి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగస్వామి సీనియర్ నాయకులు అంజయ్య ఎల్లయ్య రాములు మచ్చగిరి మల్లేష్ యూత్ నాయకులు రాజు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అండగా ఉంటాం. వార్డు సభ్యుడు ఆనగంటి కృష్ణ



మునుగోడు డిసెంబర్ 31 (నిజం న్యూస్): మునుగోడు మండలం పలివెల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి అండగా ఉంటానని ఆ గ్రామ వార్డు సభ్యుడు ఆనగంటి కృష్ణ అన్నారు బుధవారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పలకలు పెన్నులతో పాటు పలు ఉపయోగపడే వస్తువులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు వ్యవస్థను అరికట్టడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలో బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులందరూ ప్రభుత్వ ఉద్యోగాలు రావాలంటే ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెరుకు సునీత సైదులు, వార్డు సభ్యులు కొండూరి మాధవి, బత్తుల శేఖర్, గోసు కొండ మల్లేష్, ప్రధానోపాధ్యాయులు ఆదే సత్యనారాయణ, ఉయ్యాల సోమయ్య, నాయకులు దాడి జితేందర్ రెడ్డి, సొల్లేటి నరసింహ, చారి, రాజేందర్ రెడ్డి, రాము, శ్రీనివాసు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు...

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## కొరటికల్లు గ్రామపంచాయతీలో చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించిన సర్పంచ్ అద్దంకి రామలింగయ్య

మునుగోడు డిసెంబర్ 31 (నిజం న్యూస్): మునుగోడు మండలం కొరటికల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అద్దంకి రామలింగయ్య చేతుల మీద చీరల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మందుల అంజయ్య, వార్డు నెంబర్లు దండు లింగయ్య, అద్దంకి భారతమ్మ, చింతపల్లి సుశీల, అద్దంకి వెంకన్న, మాదిరెడ్డి దేవకమ్మ, బొల్లం యాదయ్య, బోడిశ మల్లేష్, కురపాటి గిరి, మరియు పంచాయతీ కార్యదర్శి జి శ్రీనివాస్, వి బి కే బేరి రామదాసు, గ్రామ ప్రజలు, తదితరులు, మొదలైన వారు పాల్గొన్నారు...



## నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌కి సన్మానం చేసిన యువ నాయకులు

ఇల్లంతకుంట డిసెంబర్ 31(నిజం చెపుతాం)పెద్దలింగాపురం గ్రామంలో నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య,వార్డు సభ్యులు లింగంపెల్లి అనిల్ లను ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన యువ నాయకులు ఈ కార్యక్రమంలో మిసరగండ్ల అనిల్, మంద అనిల్,శనిగరం అనిల్ కాసుపాక కృష్ణ కాంత్,చిగుర్ల అనిల్,దమ్మని భూపతి,చిట్యాల సంజీత్,బెజ్జెంకి శ్రీను, దమ్మని అజయ్, తదితరులు పాల్గొన్నారు.



# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి

అనపర్తి డిసెంబర్ 31(నిజం చెపుతాం దినపత్రిక)తూర్పుగోదావరి జిల్లా అనపర్తి: నూతన సంవత్సరం ప్రారంభమవుతున్న సందర్భంగా అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి ఆనందం, ఆరోగ్యం, శాంతి, సౌభాగ్యాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. గత వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం పక్కనపెట్టడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి నిలిపివేసిన సంక్షేమ పథకాలను పునఃప్రారంభించి పేదల జీవితాల్లో మళ్లీ వెలుగులు



నింపాలని కోరారు. ప్రజల పక్షాన పోరాటం కొనసాగుతుందని, అనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

## వృద్ధాశ్రమంలో నారాయణ విద్యార్థుల సేవా సందర్శన

అనపర్తి డిసెంబర్ 31(నిజం చెపుతాం దినపత్రిక)నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని విద్యార్థుల్లో సేవా దృక్పథాన్ని పెంపొందించేందుకు ఏజీఎం షేక్ అలీషా ఆధ్వర్యంలో కమ్యూనిటీ సర్వీస్ క్లబ్-లైఫ్ స్కిల్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ నందకుమార్ విద్యార్థులతో కలిసి మల్లంపూడిలోని వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. అక్కడ నివసిస్తున్న వృద్ధులకు వస్త్రాలు, పండ్లు పంపిణీ చేశారు. చదువుతో పాటు సేవా లక్షణాలు అలవర్చుకొని సాధ్యమైనంతవరకు సమాజానికి సహాయం చేయాలని ఏజీఎం అలీషా విద్యార్థులకు సూచించారు. సేవా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను ప్రిన్సిపాల్ నందకుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్□ఎస్□టి రాధాకృష్ణ, సాఫ్ట్ స్కిల్ మెంటార్ కిషోర్, వైస్ ప్రిన్సిపాల్స్ వెంకటరమణ, దివ్యశ్రీ, ఏవో ఆనంద్ కుమార్, ఏడి హరీష్□తో పాటు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.





## జిల్లా ఎస్పీ 10గంటలునిబంధనలు పాటించాలా? ప్రభుత్వం రాత్రి1గంట వరకు మద్యంషాపులు పర్మిషన్ పాటించాలా?

పిఠాపురం (నిజం రిపోర్టర్) డిసెంబర్ 31 ప్రభుత్వం ఆదాయం చూసుకుంటుంది గాని 1గంవరకు షాపులు తెరచిఉంటే జరిగే అల్లర్లు, ప్రమాదాలు ఆలోచించడం లేదు. డిసెంబర్ 31 న్యూ ఇయర్ వేడుకలు సందర్భగా ప్రభుత్వం మద్యంషాపులు1గంట సమయం వరకు పర్మిషన్ ఇవ్వడం బాధాకరమని. జిల్లా ఎస్పీ 10గంటలకు ప్రజలు ఇళ్లంకే పరిమితం కావాలని మీడియాద్వారా, ప్రకటన రెండు విధాలు ఆదేశాలలో ఏది ప్రజలు పాటించాలని ఆదాయానికి ఆశపడి ఒంటిగంటవరకు ప్రభుత్వం పర్మిషన్ సరైనది కాదని పిఠాపురం లో ప్రజాసంఘాలు స్థానిక చిన్న మాంబ పార్క్ సమీపంలో బ్రాందీ షాపు వద్ద నిరసనలు తెలియజేసారు ఈసందర్భంగా ప్రజాసంఘాలు నాయకులు మీడియాతో మాట్లాడుతూ ,,31పేరుతో కుటుంబాలను వదిలి ప్రమాదాలు మరచి ప్రజలు విచ్చలవిడిగా తాగుతారని ఈ పద్ధతిని కంట్రోల్‌చేయవలసిన ప్రభుత్వ అధికారంగా ఒంటిగంట దాకా పర్మిషన్ ఇవ్వడం దారుణమని ఆదాయానికి ఆశపడి నిబందనలకు విరుద్ధంగా పర్మిషన్లు ఇవ్వడంవలన చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి




వస్తుందన్నారు ఎస్పీ ముందుగా ప్రభుత్వనికిలేకరాసి ఉంటే నిబంధనలు ప్రకారం షాపులు తొందరగా క్లోజ్ చేసే అవకాశం ఉండేదని వారు విజ్ఞప్తి చేశారు శాంతిభద్రతలు సరిగ్గా చేబట్టాలని లేనిపక్షంలో జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో రాజాలు నాగేశ్వరరావు కేత రమణ చెరుకూరి గణపతి తదితరులు పాల్గొన్నారు

## తూర్పుగోదావరి జిల్లా వ్యవసాయాధికారి పదవి విరమణ ఆత్మీయ సన్మాన సభలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి

నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో ):రాజమహేంద్రవరం సూర్య గార్డెన్స్ లో తూర్పుగోదావరి జిల్లా వ్యవసాయాధికారి శ్రీ శిష్టు మాధవరావు పదవి విరమణ చేస్తున్న సందర్భంగా ఆత్మీయ సన్మాన సభలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి పాల్గొన్ని,వారిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పాల్గొని సాలువాతో ఆయను సత్కరించి రైతుల వ్యవసాయ సేద్యం విషయంలో ఆయన రైతులకు అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారులు,



తూర్పుగోదావరి జిల్లా కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మోడరన్ డిగ్రీ కాలేజీలో స్ఫూర్తిదాయకంగా కాన్సర్ అవగాహనా సదస్సు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో.. డిసెంబర్ 31..నిజం చెపుతాం..రామచంద్రపురం పట్టణం లయన్ జి.వి.రావు డిగ్రీ కాలేజీలో బుధవారం సర్వైవల్, బ్రెస్ట్ క్యాన్సర్ లక్షణాలు, ప్రభావంపై శారదా కృష్ణ హాస్పిటల్ గైనకాలజిస్ట్, ఐవిఎఫ్ స్పెషలిస్ట్ డాక్టర్ ప్రీతి ఆధ్వర్యంలో 150 మంది విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రీతి మాట్లాడుతూ.... క్యాన్సర్ ను తొలిదశలో గుర్తించడం ద్వారా తేలికగా నయం చేయవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ విధిగా క్యాన్సర్ నిర్ధారిత పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సరైన సమయంలో వ్యాధిని గుర్తిస్తే క్యాన్సర్ మహమ్మారి బారి నుండి బయటపడవచ్చన్నారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ఒత్తిడి లేని జీవనవిధానం, మెడిటేషన్, యోగా వంటి ప్రక్రియలు జీవితంలో తప్పనిసరిగా భాగం కావాలని ఆమె సూచించారు. అనంతరం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి. రావు మాట్లాడుతూ... విద్యార్థుల ఆరోగ్య భద్రత



చర్యల్లో భాగంగా ఈ అవగాహన సదస్సు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుత సమాజంలో వైద్యుల యొక్క పాత్ర చాలా క్రియాశీలకమైనదని రావు కొనియాడారు. అనంతరం డాక్టర్ ప్రీతిని, జి. వి. రావు ఆధ్వర్యంలో ఆత్మీయంగా సత్కరించారు. కార్యక్రమంలో డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ జి. మాణిక్యం,పట్టణ ప్రముఖుడు గొల్లపల్లి కృష్ణ, మోడరన్ డిగ్రీ కాలేజీ, స్టాఫ్, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగానికి శరాఘాతంగా మారిన ప్రభుత్వ విధానాలు

**- ప్రతీ పంటకు సరైన గిట్టు బాటు ధర లేక రైతుల దీనావస్థ...**

**- కానరాని మార్క్ఫెడ్ లు--వాటి చైర్మన్ లు**

నిజం చెపుతాం పత్రిక(స్పెషల్ బ్యూరో): ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నడూ లేని విధంగా రైతులు తమ పంటలకు సరైన గిట్టుబాటు ధరలు లేక అత్యంత దారుణమైన పరిస్థితులను చవిచూస్తున్నారు. ఏడాది పొడవునా ఒక పంట తర్వాత మరొక పంట ధరలు పాతాళానికి పడిపోవడంతో దిక్కుతోచని పరిస్థితికి నెట్టబడుతున్నారు. బర్లీ పొగాకు ధర పతనంతో ప్రారంభమై కోకో, తోతాపురి మామిడి, ఆయిల్‌పామ్, మిరప, మొక్కజొన్న, శనగ, అరటి, పత్తి. ఇలా అన్ని రకాల వాణిజ్య పంటల ధరలు మార్కెట్లో దారుణంగా పడిపోయాయి. ఆఖరికి కొబ్బరి, టమాటా, ఉల్లి పంటల ధరలు కూడా ఊహించని విధంగా పతనమయ్యాయి. ఇప్పుడు వీటితో సహా ఆహారధాన్యాలు కూడా కనీసం మద్దతు ధరలకు కొనుగోలు చేయని పరిస్థితి రాష్ట్ర రైతాంగానికి దాపురించింది. ఇది ఏదో ఈ ఏడాదికే పరిమితమా..లేక ఇక నిరంతరం కొనసాగుతాయా..! అన్న భయాలు వ్యక్తమవుతున్నాయి. గత కొంతకాలం నుండి రాష్ట్ర వ్యవసాయ రంగంలో తీవ్రమైన మార్పులు వేగంగా చోటు చేసుకుంటున్నాయి. ఆహార పంటల నుండి వాణిజ్య, ఉద్యాన పంటల వైపు మార్పులు జరుగుతున్నాయి. వ్యవసాయ పంటలకు మద్దతు, ధరల నిర్ణయంలోను, పంటల సేకరణ, కొనుగోలు, ప్రైవేట్ దోపిడీ నియంత్రణ వంటి రైతు రక్షణ చర్యల నుండి ప్రభుత్వం తప్పుకొని పూర్తిగా స్వేచ్ఛా మార్కెట్ శక్తులకు అప్పజెప్తున్నది. దీంతో పాటు కేంద్ర సర్కార్ విదేశీ వ్యవసాయ ఉత్పత్తులపై దిగుమతి సుంకాలపై కోత పెట్టడం, కొన్నింటిపై ఎత్తివేయడం, దిగుమతులకు భారీగా అనుమతులు ఇవ్వడంతో రాష్ట్ర రైతాంగం ఈ దారుణ పరిస్థితులను ఎదుర్కోవాల్సిన దుస్థితి నెలకొంది. రాష్ట్ర రైతాంగం ఈ విపత్కర పరిస్థితుల్లో ఏ పంట వేయాలో అర్థంకాని పరిస్థితిలో చిక్కుకున్నారు. ఓ ఏడాది మొక్కజొన్న, శనగ పంటల ధర కొంచెం ఆశాజనకంగా ఉంటే, అదే ఏడాది నష్టానికి గురైన పత్తి, పొగాకు పంటలను వీడి వచ్చే ఏడాది మొక్క జొన్న, శనగ పంటలకు మరలుతున్నారు రైతులు. తీరా ఈ పంటలు చేతికి వచ్చేసరికి వీటి ధరలు తగ్గిపోతున్నాయి. మళ్ళీ వేరే పంటలకు మారుతున్నారు. ఇలా రైతులు సర్కస్ కంపెనీలా ఏడాదికేడాది పంటలు వెతుక్కోవాల్సి వస్తున్నది. స్థిరమైన పంటల నుండి నిరంతర అస్థిర పంటల సుడిగుండంలోకి నెట్టబడుతున్నారు. పండ్ల తోటల రైతుల పరిస్థితి ఇంకా దారుణంగా ఉంటుంది. నాలుగైదేళ్లు మొక్కలు పెంచి లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి, తీరా పంట చేతికొచ్చేసరికి వాటి ధరలు పడిపోయి నష్టాల బారిన పడుతున్నారు. ఇతర పంటల్లా తోటలను తొలగించి వేరే పంటకు మారిపోలేని పరిస్థితి వారిది. ఆహార పంటల ధరల కన్నా వాణిజ్య పంటల ధరలు తీవ్ర హెచ్చుతగ్గులకు గురవుతున్నాయి. దీనికి ప్రధాన కారణం వీటి ధర నిర్ణయంలో ప్రభుత్వ పాత్ర లేదా కనీస జోక్యం ఉండటం లేదు. ఇటీవల నల్ల బర్లీ పొగాకు, ఆయిల్ పామ్, కోకో గింజలు, తాజాగా అరటి గెలలు, శనగ పంటల ధరలు దారుణంగా పడిపోయిన సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు చూశాం. వ్యాపారస్తులతో సమావేశమై పంటలు కొనండని ప్రాధేయపడటం, అరకొరకగా సేకరణ చేయడం తప్ప చేసిందేమీ లేదు. రైతు సంఘాలతో కనీసం సమావేశం అయ్యేందుకు కూడా తిరస్కరించారు. ఈ విపత్కర దారుణ పరిస్థితులు రాష్ట్రంలో అధిక వ్యవసాయ ఉత్పత్తి వలనో లేదా పంటలు సరిగ్గా పండకపోవడమో లేదా పకృతి వైపరీత్యాల వలనో దాపురిస్తున్నవి కావు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధ్వంసకర వ్యవసాయక విధానాల వల్ల ఈ హానికర మార్పులు చోటుచేసుకుంటున్నాయి. కేంద్రంలో మోడీ సర్కారుతో తెలుగుదేశం-జనసేన జత కట్టడంతో ఆంధ్రరాష్ట్ర రైతాంగం మరింత ప్రమాదంలో పడింది. కేంద్ర బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని పంటలకు ధరల మద్దతు ఇవ్వకపోయినా, మద్దతు ఉన్న పంటలు సకాలంలో సేకరించక పోయినా లేదా కొనక పోయినా టిడిపి కూటమి పెద్దలు నోరు మెదపడం లేదు. ఆఖరికి పత్తి, మొక్కజొన్న, ఆయిల్‌పామ్, అరటి తదితర ఉత్పత్తులపై దిగుమతి సుంకాలు దారుణంగా దిగకోసినా, రాష్ట్ర రైతాంగాన్ని తీవ్రంగా దెబ్బ తీసేలా విచ్చలవిడిగా విదేశాల నుండి వ్యవసాయ ఉత్పత్తులు దిగుమతి చేసుకుంటున్నా కనీసంగానైనా మోడీ ప్రభుత్వాన్ని నిలేయడం లేదు. అడుగడుగునా లొంగి పోతున్నది. రాష్ట్ర రైతాంగాన్ని చావు దెబ్బతీస్తున్నది. ఈ రైతు వ్యతిరేక కార్పొరేట్ పోకడను నిలవరిస్తేనే రాష్ట్రంలో రైతు సేద్యం రక్షించబడుతుంది. అందుకు పార్టీలతో నిమిత్తం లేకుండా యావత్ రాష్ట్ర రైతాంగం ఐక్యమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై శక్తివంతమైన ప్రతిఘటనతో తలపడటానికి సిద్ధమవ్వాలి.

## ప్రజల సౌకర్యమే లక్ష్యంగా ముందస్తు పెన్షన్ల పంపిణీ







**- బిక్కవోలు మండలంలో 12 నూతన వితంతు పెన్షన్ల మంజూరు : ఎమ్మెల్యే నల్లమిల్లి**

బిక్కవోలు, డిసెంబర్ 31 (నిజం చెపుతాం దినపత్రిక)తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఒకరోజు ముందుగానే నిర్వహించారు. నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో లబ్ధిదారులు ఇబ్బందులు పడకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ చర్య తీసుకున్నట్లు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బిక్కవోలు మండలానికి సంబంధించి నూతనంగా మంజూరైన 12 వితంతు పెన్షన్లను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి లబ్ధిదారులకు నేరుగా అందజేశారు. సాధారణంగా ప్రతి నెల ఒకటో తేదీన పెన్షన్లు అందజేస్తామని, ఆ రోజు సెలవు అయితే 30 లేదా 31 తేదీల్లో పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. నూతన సంవత్సర వేడుకల కారణంగా ప్రజలు బిజీగా ఉండే పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఈరోజే పెన్షన్ల పంపిణీ నిర్వహించామని స్పష్టం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణం తప్ప సమగ్ర అభివృద్ధి జరగలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తోందన్నారు. బిక్కవోలు మండలంలో నూతనంగా 12 వితంతు పెన్షన్లు మంజూరు కావడం ఆనందకరమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ నూతన సంవత్సరం మరియు రాబోయే సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండల ఎంపిడివో శ్రీనివాస్, ఎంపీపీ తేతలిసుమ, గ్రామ ప్రెసిడెంట్ రామారావు, సొసైటీ అధ్యక్షులు నల్లమిల్లి వెంకటసుబ్బారెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు నల్లమిల్లి సుబ్బారెడ్డి (దత్తుడు) బిక్కవోలు మండలం కూటమి నాయకులు, బలభద్రపురం గ్రామ కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# థర్టీ ఫస్ట్ పేరుతో మద్యం అమ్మకాలతో .. ప్రజల ప్రాణాలతో చెలగాటమా...!

**- పిఠాపురం ప్రజా సంఘాల నాయకులు...**




నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో): కాకినాడ జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు 10 గంటలు వరకు నిబంధనలు పాటించాలా,ప్రభుత్వం 1గంట వరకుమద్యం షాపులు పర్మిషన్ పాటించి నిర్వహించాల అంటూ పిఠాపురం ప్రజా సంఘాల నాయకులు ఆక్షేపన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం ఆదాయం చూసు కుంటుంది గాని 1గంవరకు షాపులు తెరచి ఉంటే జరిగే అల్లర్లు ప్రమాదాలు ఆలోచించడంలేదని వారు విమర్శించారు.కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పరిధిలో జరిగే డిసెంబర్ 31 న్యూ ఇయర్ వేడుకలు సందర్భగా ప్రభుత్వం మద్యంషాపులు ఒంటి గంట సమయంవరకు పర్మిషన్ ఇవ్వడం బాధాకరమని పిఠాపురం ప్రజా సంఘ నాయకులు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ 10 గంటలకు ప్రజలు ఇద్లంకే పరిమితం కావాలని మీడియా ద్వారా ప్రకటన రెండు విధాలు ఆదేశాలలో..! ఏది ప్రజలు పాటించాలని ఆదాయానికి ఆశపడి ఒంటి గంటవరకు ప్రభుత్వం పర్మిషన్ సరైనది కాదని పిఠాపురంలో ప్రజాసంఘాలు స్థానిక చిన్న మాంబ పార్క్ సమీపంలో బ్రాందీ షాపు వద్ద నిరసనలు తెలియజేసారు. ఈసందర్భంగా ప్రజాసంఘాలు నాయకులు మీడియాతో మాట్లాడుతూ డిసెంబర్ 31 స్ట్ పేరుతో కుటుంబాలను వదిలి ప్రమాదాలు మరచి ప్రజలు విచ్చలవిడిగా తాగుతారని ఈ పద్ధతిని కంట్రోచేయవలసిన ప్రభుత్వం అధికారంగా ఒంటిగంట దాకా పర్మిషన్ ఇవ్వడం దారుణమని, ఆదాయానికి ఆశపడి నిబందనలకు విరుద్దంగా పర్మిషన్లు ఇవ్వడంవలన చాలా ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. ఎస్పీ గారు ముందుగా ప్రభుత్వనికి, లేకరాసి ఉంటే నిబంధనలు ప్రకారం షాపులు తొందరగా ముసివేసే అవకాశం ఉండేదని వారు విజ్ఞప్తి చేశారు. శాంతిభద్రతలు సరిగ్గా చేబట్టాలని లేనిపక్షంలో జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రాజాలు నాగేశ్వరరావు, కేత రమణ, చెరుకూరి గణపతి, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్ గోడకు కన్నం వేసి 316 కోట్లు మాయం..!



నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో):జర్మనీలోని గెల్సెన్కిర్చెన్ నగరంలో చారిత్రాత్మక బ్యాంక్ దోపిడీ జరిగింది. దుండగులు పార్కింగ్ గ్యారేజీ నుంచి సురంగం తవ్వి, బ్యాంక్ గోడకు రంధ్రం చేసి లోపలికి చొరబడ్డారు. ఏకంగా 3,200 సేఫ్టీ లాకర్లను పగులగొట్టి, సుమారు ₹316 కోట్ల విలువైన నగదు, బంగారాన్ని దోచుకెళ్లారు. 2,500 మంది ఖాతాదారులు తమ ఆస్తులు కోల్పోవడంతో బ్యాంక్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. జర్మనీ నేర చరిత్రలోనే ఇది అతిపెద్ద దోపిడీగా అధికారులు భావిస్తున్నారు.

# జనసేన నాయకులు పుట్టినరోజు సందర్బంగా వృద్దులకు దుప్పట్లు, పండ్లు పంపిణి



నిజం చెపుతాం పత్రిక(స్పెషల్ బ్యూరో):రాష్ట్ర జనసేన నాయకులు వై శ్రీను పుట్టినరోజు వేడుకలు తెతలి మంగయమ్మ నర్సిరెడ్డి వృద్ధాశ్రయంలో ఘనంగా నిర్వహించుకొన్నారు.తూర్పు గోదావరి జిల్లా, అనపర్తి నియోజకవర్గం, అనపర్తి లో గల తెతలి మంగయ్యమ్మ నర్సిరెడ్డి వృద్ధాశ్రమం లో రాష్ట్ర జనసేన నాయకులు, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ జనసేన పార్టీ అధ్యక్షులు వై శ్రీను పుట్టిన రోజు వేడుకలు, అనపర్తి నియోజకవర్గ సమన్వయ కర్త రావడ నాగు ఆధ్వర్యంలో గణంగా నిర్వహించడం జరిగింది.

ముందుగా అనపర్తి గ్రామ దేవత వీరులమ్మ అమ్మవారిని దర్శించుకుని , వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు, పండ్లు నిత్య అవసర సరుకులు పంపిణీ చేసిన అనంతరం కేక్ కటింగ్ చేసి వృద్ధులకు పంచి,ముసలి తనంలో తమ వారు లేక చలించిపోతున్న వృద్ధులపై తమకున్న మంచితనం చాటు కొన్నారు.ఈ కార్యక్రమంలో మండలం పార్టీ అధ్యక్షులు ఇందల వీరబాబు,ఎన్.ఆర్.కే ప్రసాద్, గిరిజల సత్తిబాబు, యానాల కొండయ్య, టి. ఆదినారాయణ ,కే.రామారావు, మురళీ, ఎలుగుబంటి సత్య సురేంద్ర,ఏ.శివ, కోర్ల సతీష్, బాలు కాపవరం చిన్న, దుర్గ ప్రసాద్, సుబ్రమణ్యం, జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.

# గొల్లపల్లి రిజర్వాయర్ ఎవరి కోసం

- వ్యతిరేక అఖిలపక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో
- రెండో రోజు ధర్నాలో కూర్చున్న రైతులు
- ప్రభుత్వం దిగి వచ్చేంతవరకు ధర్నా ఆగదు
- ధర్నాలో పాల్గొన్న ఉస్మానియా యూనివర్సిటీ స్టూడెంట్ కళ్యాణ్ ప్రసన్న..
- జంట గ్రామాల రైతులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు







ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 31

(నిజం చెపుతాం)

ఏదుల మండలానికి చెందిన గొల్లపల్లి, చీర్కపల్లి, చెన్నారం గ్రామాల రైతులు రిజర్వాయర్ కి వ్యతిరేకంగా అఖిలపక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో రైతులు ధర్నా చేపట్టారు.అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ ఏదుల వీరాంజనేయ స్వామి రిజర్వాయర్ ప్రాజెక్ట్ అందుబాటులో ఉంది.డి5 కాలువలు 100ఫీట్ల దూరంలో, ఐ8కెనాల్ ని ఆనుకొని ఉన్నాయి. కొంచెం ముందుకు తూము ద్వారా లింకు కలిపితే ఘనపూర్ కెనాల్,బుద్ధారం కెనాల్,కు నీళ్లు ఇవ్వవచ్చు.ఇంత మంచి రిజర్వాయర్ పెట్టుకొని భూములు పోయే పనులు ఎందుకు చేస్తున్నారు...?ఎమ్మెల్యే వచ్చిన తర్వాత గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ ను ఏర్పాటు చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ రిజర్వాయర్ పెడితే మూడు గ్రామాల రైతుల రైతులువి దాదాపు 1200 ఎకరాలు కోల్పోయే అవకాశం ఉంది. కెసిఆర్ గారు మాజీ మంత్రినిరంజన్ రెడ్డి ఈ నష్టం వాటిల్లకుండా ఆలోచించి ఏదుల రిజర్వాయర్ తూము (ఓటి) పెట్టడంతో వేల ఎకరాలకు నీళ్లు పారించడం జరిగింది. అదేవిధంగా కొల్లాపూర్ నియోజకవర్గం లోని కోడేరు మరియు పాన్ గల్ మండలంలోని గ్రామాలకు, వనపర్తి నియోజకవర్గం లోని గోపాల్ పేట్, ఘణపూర్ రిజర్వాయర్ బుద్ధారం బ్రాంచ్ కాలువలు నీళ్లు పారుతాయి. ఇక్కడ రైతులకు భూములు చాలా తక్కువగా పోతాయి, అవి ఇవ్వడం కోసం మూడు గ్రామాల రైతులు సిద్ధం. గొల్లపల్లి రిజర్వాయర్ తో ఎక్కువ మొత్తంలో నష్టం వాటిల్లుతుంది దీనిని వ్యతిరేకిస్తున్నమని అన్నారు రైతులు.ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్లు దొడ్ల ఇందిర, దొడ్ల రాములు,విజయ్ మోహన్, అబ్దుల్ మహమూద్ కళ్యాణ్ ప్రసన్న, గొల్లపల్లి మాజీ సర్పంచ్ సునీల్ కుమార్, రమేష్ యాదవ్, అఖిలపక్ష నాయకులు అర్జున్ రావు,జానయ్య, శ్రీవర్ధన్ రెడ్డి, జీరాములు,తలారి కురుమయ్య, జెట్టి రాములు, గొల్ల బుడ్డయ్య,చంద్రకళ, రేణుక, అజయ్, గడ్డి గోపుల కురుమయ్య, గడ్డి గోపుల మహేష్, దొడ్ల నాగరాజు, సుబ్బా రెడ్డి, ఉత్తరెడ్డి,దొడ్ల స్వామి, బంకల, కళ్యాణ్, స్వామి, ఉప్పరి వెంకటయ్య, నితీష్ పానుగంటి తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కొత్త ఊపు-మంత్రి సుభాష్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం),చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... డిసెంబర్ 31.. నిజం చెపుతాం న్యూస్...కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే పాలనలో నూతన ఒరవడి సృష్టిస్తూ, 18 మాసాల్లో చారిత్రక విజయాలను సొంతం చేసుకుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలపై మంత్రి సుభాష్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం 'స్వర్ణాంధ్ర' దిశగా వేగంగా అడుగులు వేస్తోందని ఆయన తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను ప్రభుత్వం సూపర్ హిట్గా అమలు చేసిందని మంత్రి వెల్లడించారు. 'తల్లికి వందనం' ద్వారా 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10,090 కోట్లు, 'దీపం-2' పథకం ద్వారా 2 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశామని గుర్తుచేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా 3.25 కోట్ల మందికి లబ్ధి చేకూరిందన్నారు. అలాగే ఎన్టీఆర్ భరోసా కింద రికార్డు స్థాయిలో రూ.50,000 కోట్లకు పైగా పెన్షన్లు అందజేశామని తెలిపారు. కేవలం సంక్షేమమే కాకుండా అభివృద్ధికి పెద్దపీట వేసామని మంత్రి సుభాష్ అన్నారు. సీఐఐ సమ్మిట్ ద్వారా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నామని, తద్వారా 16.13 లక్షల ఉద్యోగాలకు మార్గం సుగమమైందన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టులు, 5,757 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ ప్రక్రియ చేపట్టడం యువత పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. రైతు సంక్షేమానికి కట్టుబడి 'అన్నదాత సుఖీభవ' కింద రూ.6,310 కోట్లు జమ చేశామని, ధాన్యం సేకరణ డబ్బులు 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో వేశామని తెలిపారు. పోలవరం పనుల్లో వేగం పెంచడంతో పాటు, 100 రోజుల్లోనే హంద్రీనీవా కాలువ విస్తరణ పూర్తి చేశామని చెప్పారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ను అరికట్టడానికి 'ఈగల్ టాస్క్ ఫోర్స్' ఏర్పాటు చేశామని, తద్వారా క్రైమ్ రేట్ గణనీయంగా తగ్గిందని మంత్రి తెలిపారు. రోడ్ల మరమ్మతులకు రూ.1,000 కోట్లు కేటాయించడమే కాకుండా, మరో 3 వేల కోట్లు రహదారుల నిర్మాణానికి కేటాయించామన్నారు. గ్రామాల్లో 'పల్లె పండుగ' ద్వారా 4,000 కి.మీ రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. ఈ ఏడాది మైనారిటీల సంక్షేమానికి రూ. 3,670 కోట్లు ఖర్చు చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో, రాష్ట్ర ఆర్థికాభివృద్ధిని 11.28 శాతం డబుల్ డిజిట్ గ్రోత్కు చేర్చగలిగామని ఆయన హర్షం వ్యక్తం చేశారు.అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని, 2025లో సాధించిన ఈ 60 విజయాలు కేవలం ఆరంభం మాత్రమేనని మంత్రి సుభాష్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని ఉన్నత స్థానంలో నిలబెట్టడమే లక్ష్యంగా కృషి జరుగుతుందన్నారు. ప్రజల పక్షాన నిలిచి జన రంజక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# యువతరానికి ఆదర్శంగా నిలుస్తున్న గొల్లపల్లి యువకులు

**- కొత్త సంవత్సరానికి రక్తదానం చేసిన యువకులు**
**- హెల్పింగ్ హ్యాండ్స్ రక్తదాన శిబిరం విజయవంతం**







ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 31 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా ఏదుల మండలం గొల్లపల్లి గ్రామంలో విన్నుతంగా నూతన సంవత్సర వేడుకలు చేసుకున యువత.ప్రతి సంవత్సరం రక్త దానం చేస్తుయువతరానికి అదర్శంగా నిలుస్తున్నారు.నేడు జరిగిన హెల్పింగ్ హ్యాండ్స్ రక్తదాన శిబిరం విజయవంతంగా పూర్తి చేసిన మీ అందరికి ధన్యవాదాలు.ఇ ర ా ం ్ య ్ ర ్ వ ు ం ల ో ప్రశాంత్,నరేష్,డెవిన్,హర్ష,రాంబాబు,కాశీం,సునీల్,రాధ,నాగేంద్ర దం,రాజు,హరీష్,శ్రీను,పాల్గొన్నారుసమాజ సేవలో భాగంగా మీరు చేసిన ఈ మంచి పనికి హెల్పింగ్ హ్యాండ్స్ ఎల్లపుడు మీకు రుణపడి ఉంటుంది.

# జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 31: జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఒక ప్రకటన విడుదల చేశారు. నూతన సంవత్సరం జిల్లా ప్రజలందరికీ ఆరోగ్యం, సుఖసంతోషాలు, శాంతి, సమృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రజల సహకారం కొనసాగాలని, జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు నడిపేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ప్రజలందరూ ఐక్యతతో ముందుకు సాగుతూ జిల్లా అబివృద్దిలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు.



# త్వరలోనే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి ఎమ్మారై మెషిన్ ఎమ్మెల్యే

**- గండ్ర సత్యనారాయణ రావు**




జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 31: బుధవారం ఐడిఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో హెచ్డిఎఫ్సి బ్యాంకు సి ఎస్ ఆర్ నిధుల నుండి ఎమ్మారై మిషన్ కొనుగోలుకు చెక్కును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, హెచ్డిఎఫ్సి బ్యాంకు రీజినల్ హెడ్ వెంకటేష్ చల్వర్ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హెచ్డిఎఫ్సి బ్యాంకు చెక్ అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ భూపాలపల్లి వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య సేవలకు వచ్చే రోగుల సౌకర్యార్థం ఎమ్మారై మిషన్ ను అతి త్వరలోనే ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గతంలో ఎమ్మారై సేవలకు ఎంజీఎం ఆస్పత్రి కి లేదా ఏదైనా ప్రైవేటు ఆసుపత్రులకు ప్రజలు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు అలాంటి అవసరం లేకుండా భూపాలపల్లి జిల్లా కేంద్రానికే కాకుండా భూపాలపల్లి జిల్లా సరిహద్దునున్న ఛత్తీస్గడ్, మహారాష్ట్ర ప్రజలకు సైతం ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఎమ్మారై మిషన్ ఏర్పాటు హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ ను కోరగా సి ఎస్ ఆర్ ద్వారా అందించడం సంతోషకరమైన విషయం అన్నారు. ఎమ్మారై మిషన్ ఏర్పాటు పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సర్కిల్ హెడ్ కర్ణాకర్ రెడ్డి, బ్రాంచ్ హెడ్ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# స్టేట్ లీడ్ ఛాంపియన్ గుడ్ మార్నింగ్








**- భారత అతిపెద్ద విద్యా పోటీల్లో "గుడ్ మార్నింగ్" మెరుపు.**
**- రాష్ట్రవ్యాప్తంగా మూడు వేల విద్యార్థుల పోటీల్లో టాప్ టెన్నర్స్.**
**- నేషనల్ లీడర్ ఛాంపియన్ పోటీకు గుడ్ మార్నింగ్ విద్యార్థి.**
**- మహా ప్రజలకు గర్వించేలా చేసింది గుడ్ మార్నింగ్.**

మహాదేవపూర్, డిసెంబర్ 31( నిజం చెపుతాం) ఆంగ్ల విద్య ను అందించడంలో గత 30 సంవత్సరాలుగా తన ప్రతిభను కనబరిచిన గుడ్ మార్నింగ్ పాఠశాల, మరోసారి రాష్ట్ర మరియు జాతీయస్థాయిలో మహాదేవపూర్ గ్రామ పేరును, పలికేలా చేసింది. లీడ్ టెక్నాలజీ, సొల్యూషన్ సాంకేతిక విద్యలు అందిస్తున్న సంస్థ నేషనల్ మరియు ఇంటర్నేషనల్ స్థాయిలో ప్రఖ్యాతి గాంచి ఉన్న ఈ సంస్థ తమ టెక్నాలజీ లో విద్యార్థుల నైపుణ్యానికి ఒక పరీక్ష పెట్టింది, హైదరాబాద్ కేంద్రంగా ఏర్పాటుచేసిన కాంపిటీషన్లో, గుడ్ మార్నింగ్ గ్రామర్ స్కూల్ పాఠశాలకు చెందిన 33 మంది విద్యార్థులు పాల్గొని నలుగురు విద్యార్థులు టాప్ టెన్ స్థానాన్ని సాధించి ఛాంపియన్లుగా నిలిచారు. ఒక విద్యార్థికి జాతీయ స్థాయి ఫైనల్ లీడ్ కాంపిటీషన్ కు అర్హత పొందేల ప్రతిభ కనబరచడం జరిగింది.

**భారత అతిపెద్ద విద్యా పోటీల్లో "గుడ్ మార్నింగ్" మెరుపు.**

భారత దేశంలోనే కాకుండా వరల్డ్ వైడ్ ప్రపంచవ్యాప్తంగా మూడో స్థానంలో టెక్నాలజీ అందించడంలో ఉన్నటువంటి లీడ్ సంస్థ, లీడ్ ఛాంపియన్షిప్ తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా 250 లీడ్ ఆర్గనైజేషన్, కలిగి ఉన్న పాఠశాలలకు చెందిన మూడువేల విద్యార్థులు ఈ ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొనడం జరిగింది. లీడ్ సంస్థ నిర్వహించే కాంపిటీషన్ లో గుడ్ మార్నింగ్ గ్రామర్ హై స్కూల్ కు చెందిన 33 విద్యార్థులు పాల్గొని, లీడ్ ఛాంపియన్ లో,కె జె, అద్విత్, శ్రీవత్సా, ఎస్,సాయి చరణ్,లు లీడ్ ఛాంపియన్ టాప్ టిన్నర్స్ గా ముగ్గురు విద్యార్థులు నిలవడం జరిగింది. జాతీయ మరియు అంతర్జాతీయ టెక్నాలజీ విద్య రంగానికి సంబంధించిన ఈ సంస్థ నిర్వహించిన ఛాంపియన్షిప్ లో గుడ్ మార్నింగ్ విద్యార్థుల ప్రతిభ, ఆంగ్ల విద్య టెక్నాలజీ ప్రదర్శన,లో ప్రతిభ, ఈ సంస్థలో విజయం సాధించడం సాధారణ విషయం కాదు విద్య పై గుడ్ మార్నింగ్ పాఠశాల అంకితభావం, ఉపాధ్యాయులు, యాజమాన్యం కష్టానికి ఒక ఫలితం.

**నేషనల్ లీడర్ ఛాంపియన్ పోటీకు గుడ్ మార్నింగ్ విద్యార్థి.**

మారుమూల ప్రాంతంలోని గుడ్ మార్నింగ్ అనే ఓ పాఠశాల, రాష్ట్రవ్యాప్తంగా అంతర్జాతీయ టెక్నాలజీ విద్యను మారుమూల ప్రాంతంలో అందిస్తూ, రాష్ట్రంతోపాటు దేశంలో, పాఠశాల పేరుతో పాటు మహాదేవపూర్ గ్రామ పేరును కీర్తించేలా, రాష్ట్ర ఆంగ్ల పాఠశాలకు చెందిన మూడువేల విద్యార్థుల సమక్షంలో, గుడ్ మార్నింగ్ విద్యార్థుల, టెక్నాలజీ విద్య ప్రతిభ బెంగళూరు కేంద్రంగా ఫిబ్రవరి 28న భారత దేశంలోని రాష్ట్రాల్లో నిర్వహించిన లీడ్ ఛాంపియన్ పోటీల్లో ఎంపికైన నేషనల్ ఛాంపియన్షిప్ కు విద్యార్థులు అర్హత పొందడం మరింత గర్వించే విషయం. ప్రస్తుతం గుడ్ మార్నింగ్ పేరు జిల్లా లో ఆంగ్ల విద్యలో మారుమోగుతున్న క్రమంలో ఇప్పుడు రాష్ట్రం తో పాటు భారతదేశంలో మహాదేవపూర్ కేంద్రంగా నిర్వహించబడే గుడ్ మార్నింగ్ గ్రామర్ హై స్కూల్ పేరు నేషనల్ పరంగా మారు మోగా నుంది. జాతీయ సదస్సులో, గుడ్ మార్నింగ్ విద్యార్థుల మరింత ప్రతిభ కనబరిచి లీడ్ ఇండియన్ ఛాంపియన్ గుడ్ మార్నింగ్ విద్యార్థులుగా నిలవడం ఖాయం అని స్పష్టమవుతుంది. తన విద్యతో విద్యార్థుల భవిష్యత్తుతో పాటు గ్రామ పేరును కీర్తింప చేస్తున్న గుడ్ మార్నింగ్ యజమాన్యం మరియు విద్యార్థులకు, గ్రామ ప్రజలు మరియు తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, స్టేట్ లీడ్ టాప్ టెన్నర్ స్, గా నిలిచిన విద్యార్థులకు, అభినందనలు తెలుపుతూ, నేషనల్ ఛాంపియన్ లో పాల్గొని, లీడ్ ఇండియా ఛాంపియన్ గా విజయం సాధించాలని, ఆశీర్వదిస్తున్నారు గ్రామ మరియు మండల ప్రజలు.

# వైద్యులు సమయ పాలన పాటించాలి.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**-**
**(రామగుండం)గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన,జిల్లా కలెక్టర్**

రామగుండం డిసెంబర్ 31, (నిజం న్యూస్)వైద్యులు సమయ పాలన పాటించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం (రామగుండం)గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో వైద్యులు సమయ పాలన పాటిస్తూ విధులకు తప్పకుండా హాజరుకావాలని ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.జనరల్ ఆసుపత్రి లోని క్రిటికల్ కేర్,ఆర్థోపెడిక్ సర్జరీ బ్లాక్ లను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల నుంచి తమకు ఎటువంటి ఫిర్యాదులు రాకుండా వైద్య సిబ్బంది సేవలు అందించాలని కలెక్టర్ సూచించారుఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాళ్ సింగ్, డాక్టర్ లు కృపా బాయి,రాజు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన, మద్యం మత్తులో అల్లర్లకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు..



– ఖని:వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి

రామగుండం డిసెంబర్ 31,( నిజం న్యూస్)డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా గోదావరిఖని 1 టౌన్ పరిధి ప్రజలకు సూచనలు,హేచ్చరికలు చేస్తూ..గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఒక పత్రిక ప్రకటన విడుదల చేయడం జరిగింది.గోదావరిఖనిలో డి.జె.లు మరియు ఎక్కువ శబ్దాన్ని ఇచ్చే సౌండ్ సిస్టంను వినియోగించరాదు. మద్యం సేవించి రోడ్లపై ర్యాష్ డ్రైవింగ్,రాంగ్ రూట్,త్రిబుల్ డ్రైవింగ్ చేస్తూ వాహనములు నడుపరాదు,అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకొనబడును. ప్రమాదాలు సంభవించి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయి అన్నారు.డిసెంబర్ 31వ తేదీన రాత్రి వేళ కేకలు వేస్తూ..వాహనాలపై తిరగుతూ గుంపులు, గుంపులుగా చేరి నడి రోడ్డుపై కేకులు కోసి అల్లర్లు,గొడవలకు, బెదిరింపులకు పాల్పడరాదు.హద్దుమీరి ప్రవర్తిస్తే చర్యలు తప్పవు.డిసెంబర్ 31వ తేదీన పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో పెట్రోలింగ్,విసబుల్ పోలిసింగ్,వాహనాల తనిఖీ లు,స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ముమ్మరంగా ఉంటుంది.మద్యం సేవించి అల్లర్లకు పాల్పడడం, ద్విచక్ర వాహనాలకు సైలేన్సర్ తీసేసి అధిక శబ్దాలతో హోరెత్తించడటం, బాణాసంచా పేల్చడం వంటి వాటి వలన ప్రశాంతతకు భంగం కలిగి ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది.కావున ఇలాంటి వాటికి పాల్పడితే తగిన చర్యలు తీసుకొనబడును.

మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా,ఈవ్ టీజింగ్ కు పాల్పడినా చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోబడును. తల్లిదండ్రులు ఈవిషయాలను గమనించి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసినదిగా గోదావరిఖని సీఐ హెచ్చరించారు.

# అర్ధరాత్రి 12కు వేయి కండ్లతో చూపు




**- కొత్త సంవత్సరానికి స్వాగతంలో సంబరాలు.**
**- గల్లీ వాడా పిల్లా పాప అంతా ఏకమై, హ్యాపీ న్యూ ఇయర్ కేకలు.**
**- న్యూ ఇయర్ తో ముగ్గులతో ముస్తాబై న ముంగిట్లు.**

మహాదేవపూర్ డిసెంబర్ 31 (నిజం చెపుతాం) గడచిన 12 నెలల్లో ఆనందాలు బాధలు తీపి జ్ఞాపకాలు ఇక నీటి నుండి సమాప్తమై, మరిన్ని వెలుగు ఆనందంతో రాబోయే రోజుల్లో, అన్ని సాఫీగా సక్రమంగా అనుకున్న లక్ష్యాలకు విజయం సాధించి ఉంటామని ఒక సంకల్పం, పాత సంవత్సరానికి స్వస్తి పలుకుతూ, కొత్త సంవత్సరానికి ఆహ్వానిస్తూ, ఉమ్మడి మండలంలో 2026 నూతన సంవత్సర వేడుకలకు, సర్వం సిద్ధం చేసుకోవడం జరిగింది. కుల మతాలకు అతీతంగా, చిన్న పెద్ద పిల్ల పాపలు, ప్రజా ప్రతినిధులు అధికారులు బేద భావం లేకుండా, నూతన సంవత్సరం ఒకే ఆనందం అందరి జీవితాల్లో, ఒక రంగుల కలలను అందిస్తూ సంవత్సర కాలమంతా ఆనందంగా గడుపుకోవాలని కోరిక బుధవారం పాత సంవత్సరం చివరి రోజు కావడం అర్ధరాత్రి 12 గంటల సమయం కొరకు వేయి కండ్లతో వేచి చూసి, కరెక్ట్ కట్ చేయగానే మండలమంతా ఒకే కేక హ్యాపీ న్యూ ఇయర్,

**కొత్త సంవత్సరానికి స్వాగతంలో సంబరాలు.**

కోటి ఆశలతో సంబరాలు నిర్వహించుకొనుటకు సిద్ధమై నూతన సంవత్సరాన్ని స్వాగతించడం జరుగుతుంది. గడిచిన 25, విద్యా వ్యవసాయం వైద్యం, వ్యాపారం లాంటి, వాటిలో కష్టనష్టాలు ఎదుర్కొన్న ఆత్మ ధైర్యంతో ముందుకు సాగి నిలబడిన ప్రతి ఒక్కరూ, కొత్త సంవత్సరం తమకు ఉన్న కోటి ఆశలు, ఆనందాన్ని కలిగిస్తుందని, అంతా శుభమే జరుగుతుందని, దృడ సంకల్పంతో కొత్త సంవత్సర స్వాగతానికి, పలు విధమైన కార్యక్రమాల్లో నిమగ్నమై, తీపి పదార్థాలు, కొత్త వస్తువులు కొత్త వస్త్రాలు, ప్రారంభానికి పలు ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసుకొని, ప్రారంభానికి సిద్ధమై నేడు నూతన సంవత్సర, శుభాకాంక్షలతో, సిద్ధం చేసుకోవడం జరిగింది.

**న్యూ ఇయర్ తో ముగ్గులతో ముస్తాబై న ముంగిట్లు.**

మండలంతో పాటు ఉమ్మడి మండలంలోని, గ్రామాల్లో సంక్రాంతి పర్వ దినాలు కూడా సమిస్తున్న క్రమం, మరోవైపు నూతన సంవత్సర ప్రారంభ వేడుకలు, కలిసి రావడం, గ్రామాల్లో ముంగిట్లు, నూతన సంవత్సర వేడుకల స్వాగతం కొరకు సిద్ధమై, రంగుల వలే తమ జీవితాల్లో 2026, నూతన సంవత్సరం, లో ఆనందం ఐశ్వర్యం ఆరోగ్యం సంపూర్ణంగా, కలగాలని వేడుకుంటూ రంగులతో ముంగిట్లు ముస్తాబు కావడం జరిగింది. ఉమ్మడి మండలంలో ఎటు చూసినా పిల్ల, పాప, ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు, వ్యాపార సముదాయాలు, అంతా, కొత్త సంవత్సర శుభాకాంక్షలతో "అలా బలై" ప్రత్యేక గిఫ్టులు అందిస్తూ, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకోవడం జరుగుతుంది. మండల కేంద్రంలోని, ప్రెస్ క్లబ్ లో అధ్యక్షులు మిన్ను భాయ్, ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించడం. అలాగే మండలంలోని, నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీల్లో సర్పంచులు ప్రత్యేకంగా మహాదేవపూర్ గ్రామ పంచాయతీలో హసీనా అక్బర్ ఖాన్, నూతన సంవత్సర వేడుకలు నిర్వహించడం, అలాగే పాత్రికేయులు, అయితే రాజిరెడ్డి, దుర్గయ్య, సుశాంక్, అన్వర్, అజ్జు, షఫీ, అనిల్, తులసి నగేష్, భాస్కర్, సాంబయ్య, సయ్యద్ జమీల్, పిడుగు బాపు, నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవడం జరిగింది. అలాగే ప్రైవేటు పాఠశాల్లో, కుల సంఘాలు అలాగే స్వచ్ఛంద సంఘాల ఆధ్వర్యంలో కూడా నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకున్నారు, మరోవైపు ఉమ్మడి మండలంలోని, ఏసుక్రీస్తు ప్రార్థన మందిరాల్లో, పాస్టర్ల సమక్షంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.

# హోలీ వర్డ్స్ హైస్కూల్లో హటహ సంఘ నూతన సంవత్సర వేడుకలు ఘనంగా



మహబూబాబాద్, 31,డిసెంబర్, జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)

స్థానిక హోలీ వర్డ్స్ హైస్కూల్లో హటహ సంఘ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల కరెస్పాండెంట్ ఎస్తేరు జయశ్రీ ఆధ్వర్యంలో జరిగింది ఈ సందర్భంగా విద్యార్థులు పాఠ్యాంశాలకు సంబంధించిన చిత్రపట పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అనుదీప్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ,నూతన సంవత్సరంలో నూతన ఉత్సాహంతో చదువులో, ఆటల్లో, పాటల్లో అన్ని రంగాల్లో ముందుండి రాణించాలి"అని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ప్రతి తరగతిలో కేక్ కట్ చేసి విద్యార్థులతో కలిసి నూతన సంవత్సరాన్ని ఆనందంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ జయశ్రీ, ప్రిన్సిపల్ అనుదీప్, అభిషేక్, ఉదయశ్రీ, సాహితి, ఉష, హైమావతి, రవి, వీరన్న, కృష్ణవేణి, హసీనా, స్వరూప, ఐలయ్య, నసీమా, ఉమేష్ తో పాటు పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థినీ-విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థిని విద్యార్థులకు ప్రేరణాత్మకమైన అవగాహన సదస్సు





రామగుండం డిసెంబర్ 31, (నిజం న్యూస్)శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన జీయర్ స్వామి వారి మంగళాశాసనములతో,శ్రీశ్రీ శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి వారి దివ్య అనుగ్రహములతో..మరియు ఎన్.సి.ఆర్.టి మరియు రాష్ట్రస్థాయి నిపుణుల ఆధ్వర్యంలో..స్థానిక కృష్ణవేణి పాఠశాల మార్కండేయ కాలనీ లో 8వ,9వ,10వ తరగతి విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమంను తేదీ: 31.12.2025 (బుధవారం)మధ్యాహ్నం 2:30ని:లకు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి,కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీమతి పి.మంజుల శ్రీనివాస్ రెడ్డి పాల్గొనిముఖ్య అతిథిగా డాక్టర్ యాదగిరి శేఖరరావు అధ్యక్షత వహించనుండగా, రాష్ట్ర ప్రజ్ఞా వికాస్ గౌరవ అధ్యక్షులుగా పాల్గొని విద్యార్థుల్లో చదువుపై ఆత్మవిశ్వాసం,పరీక్షల పట్ల ఉన్న భయాన్ని తొలగించడం,లక్ష్య సాధన దిశగా..సరైన మార్గదర్శక సూత్రాలు వివరించారు.చివరిసారిగా కృష్ణవేణి స్కూల్ డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.ఈ సదవకాశాన్ని విద్యార్థులు,తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోనందుకు నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు.



# 35 ఏళ్ల సేవలకు ఘనవిదాయము





**- ఒబిలిశెట్టి రామకృష్ణకు డీఎంహెచ్ఓ చేతుల మీదుగా రిలీవింగ్ ఆర్డర్**

మహబూబాబాద్, డిసెంబర్, 31,జిల్లా ప్రతినిధి (నిజం న్యూస్)జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో సబ్ యూనిట్ ఆఫీసర్గా విధులు నిర్వహిస్తున్న శ్రీ ఒబిలిశెట్టి రామక ృష ఈ రోజు పదవీ విరమణ చేయగా, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి చేతుల మీదుగా ఆయనకు రిలీవింగ్ ఆర్డర్ అందజేయడం జరిగింది ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ%"%రామక ృష 35 సంవత్సరాల పాటు ఆరోగ్య శాఖలో హెల్త్ అసిస్టెంట్, హెల్త్ సూపర్వైజర్, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్, జిల్లా సబ్ యూనిట్ ఆఫీసర్గా వివిధ హోదాల్లో బాధ్యతాయుతంగా పనిచేశారని, వారి సేవలు జిల్లా వైద్య శాఖకు ఎనలేని గర్వకారణమని ప్రశంసించారు.తన సేవా కాలంలో ఆయన 6 మంది జిల్లా వైద్యాధికారులు, 4 మంది జిల్లా కలెక్టర్లచేత అత్యుత్తమ పురస్కారాలు, అనేక అవార్డులు పొందారని గుర్తు చేశారు జిల్లా కార్యాలయాన్ని స్మూత్గా నడపడంలో ఆయన పాత్ర అమూల్యమని పేర్కొన్నారు జిల్లాలోని 20 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఒక అర్బన్ పీహెచ్సీ, ఒక బస్తీ దావఖానాలలో పనిచేస్తున్న సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ విధులను సమర్థంగా నిర్వహించిన తీరు అభినందనీయమని కొనియాడారు ఆయన శేషజీవితం ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు, పిల్లాపాపలతో సుఖసంతోషాలతో సాగాలని ఆశీర్వదించారు ఈ సందర్భంగా రామక ృష మాట్లాడుతూ%"%తాను 1990లో సర్వీసులో చేరి డోర్నకల్, బలుపాల, ఖమ్మం, నెల్లికుదురు, ఇనుగుర్తి, చెన్నూరు, కంబాలపల్లి, మల్యాల, మహబూబాబాద్ అర్బన్ పీహెచ్సీలు మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో 31-12-2025 వరకు విధులు నిర్వహించానని తెలిపారు.35 ఏళ్ల పాటు తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ, ముఖ్యంగా తన తల్లిదండ్రులకు పాదాభివందనాలు చేశారు ఈ కార్యక్రమంలోఇన్చార్జి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. శ్రవణ్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ డా. సారంగపాణి,డా. లక్ష్మీనారాయణ, డా. విజయకుమార్, డిప్యూటీ డెమో కొప్పు ప్రసాద్, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వాలియా,ఎడ్యుకేటర్స్ రాజు, పురుషోత్తం, హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్ స్వామి, వడ్డబోయిన శ్రీనివాస్,సీనియర్ అసిస్టెంట్లు అనిల్, రవిచందర్, స్టాఫ్ నర్స్ కవిత, జూనియర్ అసిస్టెంట్లు, ఎన్హెచ్ఎం స్టాఫ్ మరియు ఆఫీస్ సబార్డినర్స్ పాల్గొన్నారు.

# 96 కోట్ల 85 లక్షల రూ. సన్నరకం వడ్ల బోనస్ సోమ్ము రైతుల ఖాతాలలో జమ..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**- ఈ ఏడాది అదనంగా 58,697.459 క్వింటాళ్ళ ధాన్యం కొనుగోలు**

**- 333 కొనుగోలు కేంద్రాల ద్వారా..834 కోట్లతో, 3,49,118.400 క్వింటాళ్ళ దాన్యము కొనుగోలు పూర్తి**



రామగుండం డిసెంబర్ 31,( నిజం న్యూస్)పెద్దపల్లి జిల్లాలో సన్న రకం వడ్ల కు బోనస్ కింద ఇప్పటి వరకు 96 కోట్ల 85 లక్షల రూ.చెల్లించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంవత్సరం ఖరీఫ్ -2025-26 వరిధాన్యం కొనుగోళ్లలో బాగంగా పెద్దపల్లి జిల్లాలో 333 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా, డిసెంబర్ 29.12.2025 నాటికి,272 కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్ళు పూర్తి కావడం జరిగిందని తెలిపారు.మిగిలిన 43 కేంద్రాలలో ధాన్యం సేకరణ త్వరితగతిన పూర్తి కావడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ఇందులో బాగంగా,జిల్లాలో ఇప్పటివరకు 333 కొనుగోలు కేంద్రాల ద్వారా,ప్రభుత్వ ఆదేశాల క్రమము కనీస మద్దతు ధర చెల్లించి,రూ.834 కోట్లతో,3,49,118.400 క్వింటాళ్ దాన్యము కొనుగోలు చేయడం జరిగింది అన్నారు. ఖరీఫ్-2024-25 లో బాగంగా ఈ తేది నాటికి జిల్లాలో 2,90,420.941 క్వింటాళ్ళ దాన్యమును కొనుగోలు చేయగా,ఈ ఏడాది అదనంగా 58,697.459 క్వింటాళ్ళ ధాన్యం కొనుగోలు చేయడమైనది.ఈ కొనుగోలు చేసిన ధాన్యమును,కొనుగోలు కేంద్రాల నుండి ఎప్పటికప్పుడు రైస్ మిల్లర్లకు తరలించడం జరిగిందని తెలిపారు. నేటి వరకు ప్రభుత్వం ద్వారా,జిల్లాలో కనీస మద్దతు ధర రూ.822 కోట్ల నిధులను,సన్నరకము ధాన్యము కొనుగోళ్ల బోనస్ విషయమై ప్రభుత్వం ద్వారా..96 కోట్ల 85 లక్షల నిధులను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగింది అన్నారు.సి.ఎం.ఆర్ డెలివరి లో బాగంగా,ప్రభుత్వ నిబంధనల క్రమము ఖరీఫ్-2024-25 సీజన్ కి సంబంధించి100% పూర్తి చేయడం జరిగింది,రబీ 2024-25 సంబంధించి నేటి వరకు 79% ప్రస్తుత ఖరీఫ్-2025-26 సీజన్ కి సంబంధించి కూడా సి.ఎం.ఆర్ డెలివరి ప్రారంబించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# పుట్టిన రోజున బీసీ నేత పాడె మోసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**- పార్టీ నేత పట్ల తన నిబద్ధతను చాటుకున్న ఎమ్మెల్యే**



జడ్చర్ల డిసెంబర్ 31, (నిజం చెపుతాం)సంతాప సూచకంగా జడ్చర్లలో బర్త్ డే వేడుకలు రద్దుకాంగ్రెస్ కార్యకర్తలు, నేతలు తన కుటుంబ సభ్యులన్న అనిరుధ్ రెడ్డి నిత్యం ఏదో ఒక ప్రత్యేకతతో తన విశిష్టతను చాటుకునే ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తన పుట్టిన రోజున ఒక కాంగ్రెస్ పార్టీకి చెందిన బీసీ నాయకుని పాడె మోసి ఆయనకు తుది వీడ్కోలు పలికారు. కాంగ్రెస్ నేత మ ృతికి సంతాప సూచకంగా తన బర్త్ డే వేడుకలను కూడా రద్దు చేసుకోవడం ద్వారా తనకు పుట్టిన రోజు వేడుకల కంటే పార్టీ నేతలు, కార్యకర్తలే ముఖ్యమని చాటారు. వివరాల్లోకి వెళ్తే ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి జన్మదినం బుధవారం డిసెంబర్ 31న కాగా ఈ సందర్భంగా ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడానికి పార్టీ నేతలు, కార్యకర్తలు భారీ ఏర్పాట్లు చేసారు. అయితే జడ్చర్లకు చెందిన కాంగ్రెస్ పార్టీ నేత బాలరాజ్ యాదవ్ రెండు రోజుల క్రితం గుండె పోటుతో హఠాన్మరణం చెందారు. గతంలో జడ్చర్ల ఎంపీటీసీగా వరుసగా మూడుసార్లు గెలుపొంది హ్యాట్రిక్ సాధించిన బాలరాజ్ యాదవ్ మరణంతో 31వ తేదీన ముందుగా నిర యించిన అధికారిక కార్యక్రమాలన్నింటినీ అనిరుధ్ రెడ్డి రద్దు చేసుకున్నారు. 31 వ తేదీ బుధవారం రోజునే బాలరాజ్ యాదవ్ అంత్యక్రియలు జరుగుతుండటంతో నేరుగా హైదరాబాద్ నుంచి చేరుకున్న అనిరుధ్ రెడ్డి బాలరాజ్ యాదవ్ శవయాత్రలో పాల్గొనడంతో పాటుగా ఆయన పాడెను మోసి ఆయన పట్ల తనకున్న గౌరవాన్ని చాటుకున్నారు. తన పుట్టిన రోజు అని కూడా ఆలోచించకుండా అనిరుధ్ రెడ్డి పాడె మోయడం కాంగ్రెస్ నేతలు, కార్యకర్తల పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతకు నిదర్శనమని ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు చెప్పారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలరాజ్ యాదవ్ పార్టీకి, ప్రజాసేవకు చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని, ఆయన మృతి పార్టీకి, నియోజకవర్గానికి తీరని లోటని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యకర్తలంటే తనకు కుటుంబ సభ్యుల్లాంటివారని, వారి కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ తాను తోడుగా ఉంటానని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే



జడ్చర్ల డిసెంబర్ 31, (నిజం చెపుతాం)ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి మిఠాయి తినిపించిన ఆర్%డ%బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిబుధవారం తన పుట్టినరోజు సందర్భంగా బుధవారం శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్రెడ్డినిమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎమ్మెల్యేకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా, ఆర్%డ%బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కూడా ఎమ్మెల్యే కలువగా ఆయన ఆప్యాయంగా మిఠాయి తినిపించి అనిరుధ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.

# పోడు భూములపై హక్కులు కల్పించండి

**- ఏజెన్సీ షెడ్యూల్ తెగలు మరియు అటవీ ప్రాంత పరంపరగత జాతులకు పోడు భూములపై హక్కులు కల్పించాలి**

**- ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు దళిత రత్న నెమలి నరసయ్య మాదిగ**

**- సర్పంచ్ మరియు ఉప సర్పంచులను ఘనంగా సన్మానించిన ఎమ్మార్పీఎస్**



గోవిందరావుపేట ప్రతినిధి డిసెంబర్ 31 (నిజం చెపూతాం)గోవిందరావుపేట మండలం రంగాపురం గ్రామంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ స్టేట్ చైర్మన్ ములుగు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన పౌర హక్కుల దినోత్సవం (సివిల్స్ డే) సమావేశం జరిగింది ఈ సమావేశమునకు గ్రామ సర్పంచ్ మోడం సమ్మక్క ఆధ్వర్యంలో సభా అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమానికి స్థానిక తాసిల్దార్ హాజరు కాగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు దళిత రత్న నెమలి నరసయ్య మాదిగ మాట్లాడుతూ షెడ్యూల్డ్ ప్రాంతంలో 1950 కంటే ముందు నుండి నివసిస్తున్న పరంపరగత జాతులు సావు చేసుకుంటున్న రెవెన్యూ అడవి భూములకు పట్టాలు పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వం 2006లో చట్టం ను 2007 నుండి కేవలం గిరిజన తెగలకు మాత్రమే పంపిణీ చేస్తున్నటువంటి అటవీ భూముల పట్టాలు ఆ ప్రాంతంలో నివసిస్తున్నటువంటి అటవీ ప్రాంత జాతులైనటువంటి మాదిగ, మాల, మన్నెపు, నేతకాని ,కులవ ృత్తులైన చాకలి,మంగలి,వడ్రంగి, గౌడ, సంచార జాతుల ప్రజలు అనాదిగా సాగు చేసుకుంటున్న భూములకు హక్కు పట్టాలు పంపిణీ చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అధికారులు అమలు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మహాజన సోషలిస్టు పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి రమేష్ మాదిగ, రంగాపురం గ్రామ పెద్దలు కొట్టం నాగయ్య, రేగ క ృషా రావు, మాజీ సర్పంచ్ వాసం కన్నయ్య,దానసర్ సారయ్య ,నేరెళ్ల నరసయ్య, సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, అంబాల గణేష్ ,దాసరి రాందాస్, కాసగాని బిక్షం గౌడ్, గోగుల బయన్న ,బొజ్జ రమేష్, పయాముల భగవంతు, జన్ను కరా కర్, గ్రామస్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కొత్తగూడలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**- ప్రేమ-శాంతి సందేశంతో అలరించిన కార్యక్రమం**

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న కొత్తగూడ ఎస్ఐ రాజ్‌కుమార్**





కొత్తగూడ మండల రిపోర్టర్ డిసెంబర్ 31(నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. మండల కేంద్రం మొత్తం పండుగ వాతావరణంతో సందడి నెలకొనగా, క్రైస్తవ విశ్వాసులు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడ పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజ్‌కుమార్ హాజరై దీప ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచానికి ప్రేమ, కరుణ, మానవత్వం, శాంతి మార్గాన్ని చూపిన క్రీస్తు బోధనలు నేటి సమాజానికి దిశానిర్దేశం చేస్తున్నాయని పేర్కొన్నారు. ద్వేషం, హింసకు తావులేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ క ృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.అన్ని మతాలు ఒకే లక్ష్యంతో మానవ సేవకే పునాది వేసినవని, సౌభ్రాత ృత్వం, సామాజిక ఐక్యతే దేశ బలమని ఎస్ఐ రాజ్‌కుమార్ స్పష్టం చేశారు. పండుగల సందర్భాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.వేడుకలలో భాగంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించగా, క్రిస్మస్ గీతాల ఆలాపనతో పరిసర ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. చిన్నారులు, యువత ప్రదర్శించిన ప్రత్యేక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రార్థనలు, సందేశాలు, శుభాకాంక్షల మార్పిడితో వేడుకలు ఉత్సాహంగా కొనసాగాయి.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, క్రైస్తవ సంఘ నాయకులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సెమీ క్రిస్మస్ వేడుకలను విజయవంతం చేశారు. కార్యక్రమం చివర్లో పరస్పర శుభాకాంక్షలు తెలియజేస్తూ, అందరూ ఆనందోత్సాహాల మధ్య వేడుకలను ముగించారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ పరమేష్, జూనియర్ అసిస్టెంట్, జిపిఓలు,డీసీసీ నాయకులు లావణ్య వెంకన్న,ములుగు జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎల్లేషా,ములుగు జిల్లా జేఏసీ అధ్యక్షులు సామ్యూల్సన్,కొత్తగూడ మండల పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు పాల్ సింగ్, సోమయ్య, సామ్యూల్, రవి ఇమ్మానుయేల్, బాబు రావు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీవన్ జిఎం ను కలిసిన,టిఆర్ఎస్ డి పార్టీ రాష్ట్ర నేతలు..

**- తోడేటి శంకర్ గౌడ్, ఈదునూరి నర్సింగ్**



రామగుండం డిసెంబర్ 31,( నిజం న్యూస్)ఓసీపీ-5 ప్రాజెక్టు బ్లాస్టింగ్ లతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని బ్లాస్టింగ్ లను నివారించాలని వినతి.తెలంగాణ రక్షణ సమితి డెమోక్రటిక్ పార్టీ ఆధ్వర్యంలో..ఓసిపి ఫైవ్ బ్లాస్టింగ్లను నివారించాలని ఆర్ జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ ని టిఆర్ఎస్ డీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్ కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా..నాయకులు మాట్లాడుతూ... గోదావరిఖని ఓసీపీ-5 ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించబడిన డివిజన్లు 10, 11, 12, 13, 30, 33 డివిజన్లను ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించడం జరిగింది.ఈ ప్రభావిత ప్రాంతాల్లోని,ప్రజలకు సింగరేణి యాజమాన్యం సరైన మౌలిక వసతులు, సదుపాయాలు కల్పించకుండా..నిర్లక్ష్యం చేయడం జరిగింది.దీంతో ఈ బ్లాస్టింగ్ల వల్ల ఈ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుంది. నిత్యం ఈ బ్లాస్టింగ్ ల వల్ల ప్రజల నివాస గ ృహాలు పగుళ్లు ఏర్పడి,ఇండ్లు కూలుతాయేమోనని భయభ్రాంతులకు గురవుతున్నారు.అలాగే బ్లాస్టింగ్లతో మరియు లారీల ఓవర్ లోడ్ వల్ల,లారీలపై పరదా వేయకుండా నిత్యం వెళ్లడం వల్ల దుమ్ము,దూళి ఇండ్లలోకి చేరి ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటూ ఊపిరి తిత్తులు,గుండె వ్యాధుల రోగాల భారిన పడుతూ..తీవ్ర అనారోగ్యానికి గురి కావాల్సి వస్తుంది. ముఖ్యంగా దుమ్ము, దూళి,పొగ,కాలుష్యం వల్ల చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు సైనటిస్, దగ్గులతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్ లో రామగుండం నియోజకవర్గ ప్రాంత ప్రజలకు క్యాన్సర్లు వచ్చే ప్రమాదం పొంచి ఉన్నది.కాబట్టి సింగరేణి యాజమాన్యం ప్రభావిత ఏరియాల్లో ఉచితంగా మెడికల్ క్యాంపులను నిర్వహించాలని టీఆర్ఎస్ఈ డిమాండ్ చేస్తున్నది.అదే విధంగా సింగరేణి యాజమాన్యం ఈ ప్రాంతంలోని ఖాళీ స్థలాల్లో ఆక్సిజన్ విడుదల చేసే చెట్లను పెంచాలని, నిరుద్యోగులకు ఇచ్చిన ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించకపోవడం దురద ృష్టకరం. ఇప్పటికైనా ఈ ప్రాంత యువకులకు వెంటనే ఉపాధి అవకాశాలు కల్పించాలని,అలాగే సింగరేణి యాజమాన్యం ప్రభావిత ప్రాంతాల్లో రోడ్లు,డ్రైన్లు,వీధి లైట్లు, మంచినీటి సౌకర్యం లాంటి వసతులు తక్షణమే కల్పించాలని జనరల్ మేనేజర్ ని కోరడం జరిగింది.తక్షణమే మేనేజర్ స్పందిస్తూ..మీరు చెప్పిన డిమాండ్లను సకాలంలో అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# పాకాల మున్నేరు ఏటి జలదోపిడికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపు

గార్ల, డిసెంబర్ 31, నిజం న్యూస్: - గార్ల మండలంలోనిదుబ్బగూడం గ్రామంలో ములకనూరు కట్టు కింద సేద్యం చేస్తున్న రైతాంగంతో సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సదస్సుకు ముల్కనూరు సర్పంచ్ వెంకట్రావు పెద్ద క ృషా పురం గంగావత్ రామ్ సింగ్ అధ్యక్షత వహించ నైనది.ఈ సదస్సులో గౌని ఐలయ్య కందునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా ములకనూరు వద్ద మున్నేరు పై ప్రాజెక్టు నిర్మాణం చేసి 24 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని అనేక పోరాటాలు చేశామని కానీ ఎలాంటి పోరాటాలు లేకుండానే ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి మంత్రులు మున్నేరు ప్రాజెక్టు నీళ్లను సీతారాం ప్రాజెక్టు ద్వారా పాలే రులో కలపడానికి 161 కోట్లు కేటాయించడం అంటే రైతుల్ని దగా చేయడమేనని అన్నారు.ములకనూరు కింద వందలాదిమంది రైతాంగం సేద్యం చేస్తున్నారని ఆ రైతాంగం తీవ్రంగా నష్టపోయేటటువంటి పరిస్థితులు ఉన్నాయని అన్నారు. నీళ్లు లేక రైతాంగం ఇబ్బందులు పడుతుంటే ఈ నీళ్లను పాలేరులో కలపడం ఏమిటి అని అన్నారు. రైతులకు స్థానిక రెవెన్యూ నీటిపారుదల అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నిన్న రైతుల భూముల్లో జెండాలు బాధటం రైతులని అవమానించడమేనని అన్నారు. ఈ విషయంపై మంత్రులను ఉన్నతాధికారులను కలిసి వినతి పత్రాలు ఇవ్వాలని తీర్మానం చేయడం జరిగింది . మా భూముల్లో కాలువలు తీయడం ద్వారా రైతాంగానికి ఇక బతుకు తె రువు లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు.ఈ కార్యక్రమంలో రైతులు జాస్తి సత్యనారాయణ సాగర్ బాబు ఉదయ్ కుమార్ జడ సత్యనారాయణ గంగావత్ లక్ష్మణ్ నాయక్ సక్రు పూ నేమ్ శ్రీనివాస్ విశ్వజంపాల పానుగంటి రాధాక ృష షరూద్దీన్ రాందాస్ ఇరి రవి సురేష్ తదితరులు పాల్గొన్నారు.